APTEL/2008/28200

## రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## అసెంబ్లీకి కెసిఆర్ రావాలని తాను కోరుకుంటున్నా

హైదరాబాద్ జూలై 19 : త్వరలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ నెల 23 నుంచి అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానున్నది. ఈ సారైనా కెసిఆర్ ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి హాజరవుతారా అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ న్యూస్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఆయన " అసెంబ్లీకి కెసిఆర్ రావాలని తాను కోరుకుంటున్నానని, తెలంగాణను 10 ఏళ్లు పాలించిన కెసిఆర్ కు మంచి రాజకీయ అనుభవం ఉందని, ఆయన వస్తే నేను సంతోషిస్తాను. కెసిఆర్ సభకు వచ్చి ఏవైనా సూచనలు చేస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం రేవంత్ రెడ్డి కూడా ఎన్నోసార్లు అన్నారు. తాను కూడా మనస్ఫూర్తిగా ఆయన సభకు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు. "బిఆర్ఎస్ లో కెసిఆర్ తర్వాత హరీశ్ రావు కీలక నేత, హరీశ్ రావుకు చాలా అనుభవం ఉంది. రాజకీయంగా చాలా విషయాలు తెలిసిన వ్యక్తి, ఆయన కోరిన వెంటనే అపాయింట్ మెంట్ ఇచ్చాను.

సంపుటి: 16 సంచిక : 73 కరీంనగర్ శనివారం, జులై 20, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ : మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన




హైదరాబాద్ జూలై 19 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అర్హత ఉండటంతో.. అవి లేకపోవడం వల్ల నిరుపేద కుటుంబాలకు పెద్ద ఆటంకంగా మారింది. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.. ఈ క్రమంలో తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని తెలిపారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. మంత్రివర్గంలో కొత్త రేషన్ కార్డు మార్గదర్శకాలపై చర్చిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎవరెవరికీ ఇవ్వాలన్నదానిపై చర్చించి.. మార్గదర్శకాలు ఖరారైన వెంటనే ప్రక్రియ ప్రారంభిస్తామని ఉత్తమ్ తెలిపారు. రేషన్ కార్డు వేరేగా.. ఆరోగ్యశ్రీ కార్డు వేరేగా ఇవ్వనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు రేషన్ కోసం.. ఆరోగ్యశ్రీ వైద్యం కోసం అని తెలిపారు. వాస్తవానికి చాలా కాలం నుంచి కొత్త రేషన్ కార్డులు అందించలేదు.. దీంతోపాటు కార్డుల్లో మార్పులు చేర్పులు ప్రక్రియ కూడా జరగలేదు.. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల నుంచి జనం రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి హామీ ఇచ్చినప్పటికీ.. ఇంకా ప్రక్రియ మొదలు కాలేదు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## కాంగ్రెస్ సంబరాలు.. కమలం వ్యూహాలు



హైదరాబాద్ జూలై 19 : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరుకు భారతీయ జనతా పార్టీ సన్నద్ధమవుతోంది. వందరోజుల హామీలు 8 నెలలైన అమలు చేయకపోగా.. డిక్లరేషన్ల పేరుతో ఆయా వర్గాలను వంచించారంటూ టీబీజేపీ నిరసన సభలకు సన్నాహకాలు చేస్తోంది. ఓ వైపు అధికార కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో మెజారిటీ అమలు చేస్తున్నామని.. ఒక్కో హామీ నెరవేరుతోందంటూ సంబరాలు చేసేందుకు రెడీ అవుతోంది. దానికి పోటాపోటీగా విపక్ష బీజేపీ అటకెక్కిన మరిన్ని హామీలంటూ ఆందోళనలకు శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో రానున్న లోకల్ బాడీ ఎన్నికలే లక్ష్యంగా అన్ని పార్టీలు పావులు కదుపుతున్నాయి. అందుకు అధికార హస్తం పార్టీ సైతం హామీలు అమలు చేస్తున్నామంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు ఉత్సావాల పేరిట కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. అయితే ప్రతిపక్ష పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసిన కమలం పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లాలని గట్టిగా నిర్ణయించుకుంది. ఇప్పటికే నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం రోడ్లెక్కి ధర్నాలు, పార్టీ కార్యలయాల ముట్టడిలు చేపట్టగా.. మహిళలకు రక్షణ లేదంటూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇటీవల ధర్నాచౌక్‌లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాడానికి ఆయా జిల్లా కేంద్రాల్లో డిక్లరేషన్ల పేరుతో భారీ సభలు పెట్టి హామీలు ఇచ్చి అరకొరగా అమలుతో ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్ ఎక్కడైతే డిక్లరేషన్లు పెట్టిందో అక్కడే అదే వర్గాల ప్రజలతో నిరసన సభలకు కాషాయ దండు స్కెచ్ వేసింది. కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను తాము అక్కడే డిక్లేర్ చేస్తామంటూ కమలం నేతలు చెబుతున్నారు. నిరుద్యోగులకు రాహుల్ గాంధీ, రేవంత్ ఎక్కడైతే సీటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చారో అక్కడి నుంచే పోరాటానికి బీజేపీ రెడీ అయింది. ఈ నెల 20న చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, ఇందిరాపార్క్ దగ్గర మహా ధర్నా చేయనున్నారు. వరంగల్‌లో కాంగ్రెస్ రైతు డిక్లేరేషన్ ఇచ్చిన చోటే రైతులతో అతిపెద్ద నిరసన సభ పెట్టి హస్తం పార్టీ మోసాన్ని డిక్లేర్ చేస్తామని బీజేపీ నేతలు చెప్పారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, సరూర్ నగర్‌లో యూత్ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్‌లో మైనార్టీ డిక్లరేషన్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లోనే హామీలు అమలు వైఫల్యాలను ఎండగట్టాలని.. భారీ నిరసన సభలతో రేవంత్ సర్కారు మోసాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ అంటోంది కమలం పార్టీ.

## కన్వర్ యాత్రపై యోగి వివాదాస్పద ఆదేశాలు.. భగ్గుమన్న సొంతపార్టీ నేతలు



లక్నో: ఏటా లక్షలాది మంది శివభక్తులు పాల్గొనే 'కన్వర్ యాత్ర' రూటులో తినుబండారాలకు సంబంధించి ఉత్తప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారంనాడు ఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదంగా మారాయి. తినుబండారాల దుకాణాల వద్ద యజమానులు, సిబ్బంది పేర్లు తప్పనిసరిగా ఉండాలని సీఎం ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలపై విపక్షాల నుంచే కాకుండా అధికార ఎన్డీయే భాగస్వాముల నుంచి కూడా విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాంటి ఆదేశాల వల్ల మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కాగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు కన్వర్ యాత్రకు వెళ్లే మార్గంలోని దుకాణాలపై యజమానులు, సిబ్బంది పేర్లు ప్రదర్శించాలని అనడం, మాంసం అమ్మకాలు నిషేధించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు మాయావతి విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రయోజనాల కోసమే యూపీ సర్కార్ ఈ ఆదేశాలిచ్చిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆమె ట్వీట్ చేశారు. ఈ చర్య ఆర్థికంగా ఒక వర్గం ప్రజలను బాయ్‌కాట్ చేయడమేనని, ఇది గర్హనీయమని అన్నారు. అత్యుత్సాహం కలిగిన కొందరు అధికారులు ఇచ్చే ఆదేశాల వల్ల అంటరానితనమనే వ్యాధి ప్రబలే అవకాశం ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ వ్యాఖ్యానించారు. మత విశ్వాసాలను గౌరవించాల్సిందేనని, కానీ అంటరానితనాన్ని ప్రోత్సహించరాదని అన్నారు. పుట్టుక, కులం, వంశం గురించి ప్రశ్నించరాదన్నారు. అందరూ భగవంతుని బిడ్డలేనని, ఎవరూ తక్కువ కులం వారు కాదని నఖ్వీ ట్వీట్ చేశారు. కన్వర్ యాత్రలో తాను పాల్గొన్న ఫోటోను కూడా ఆయన పోస్ట్ చేశారు. యాత్రలో మతపరమైన విశ్వాసాలను గౌరవించాలంటూ తమకు ఎవరూ పాఠాలు నేర్పక్కరలేదన్నారు.

## అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ : రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.అర్ శర్మ ,జనరల్ సెక్రెటరీ ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు విన్నవించారు. ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు కాబట్టి అర్చకుల బదిలీలు చేయకూడదని ముఖ్యమంత్రి సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి ఆదేశాలు ఇచ్చారు. దేవాదాయ శాఖలో 5 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, ఒకే శాఖ ఒకే వేతన విధానంలో భాగంగా అర్చక ఉద్యోగులకు ఈఏఎఫ్ ద్వారా వేతనాలు అందించడం, అర్చకులకు, సిబ్బందికి పదవీ విరమణ సమయంలో ప్రస్తుతం రూ. 2 లక్షలు మాత్రమే దేవాదాయ శాఖ చెల్లిస్తుంది. కనీస పెన్షన్ అమలు చేయాలని, దేవాదాయ శాఖ సంబంధించిన భూముల రక్షణకు రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. దేవాలయ సిబ్బందికి ఈవోల ప్రమోషన్స్ త్వరితగతిన చేపట్టాలని కోరారు.

## వానలే... వానలు



హైదరాబాద్, జూలై 19 : ల్పపీడన ప్రాంతం ఒకటి దక్షిణ, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడింది. దీని అనుబంధ ఆవర్తనం మధ్య ట్రోపోస్పియర్ వరకు విస్తరించి ఎత్తు వెళ్లే కొద్దీ నైరుతి దిశ వైపు వంగి ఉన్నది. ఋతుపవన ద్రోణి ఈరోజు జైసాల్మయిర్, కోట, గుణ, కళింగపట్నం గుండా వెళుతూ మధ్య బంగాలఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ ఎత్తులో కొనసాగుతున్నది. గాలి విచ్ఛిన్నతి ఈరోజు 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం గుండా సగటు సముద్ర మట్టానికి 3.1 కి. మీ. నుండి 5.8 కి. మీ ఎత్తు మధ్యలో కొనసాగుతూ ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉన్నది.. రానున్న ఒకటి, రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది.రేపు మరియు ఎల్లుండి రాష్ట్రంలో ఉరుములు, మెరుపులుతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. మరియు అప్పుడప్పుడు 50 కి.మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలో అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు పడనున్నాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఈ స్థాయిలో వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ అధికారులు తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.హైదరాబాద్ లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిసార్లు మెరుపులు, ఈదురుగాలులతో 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో సంభవించే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 30 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 8 - 12 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశలో వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 30.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.7 డిగ్రీలుగా నమోదైంది. 80 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.పశ్చిమ మధ్య, ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది.

## ఐఏఎస్ ట్రైనీ పూజా ఖేద్కర్‌పై యూపీఎస్సీ కేసు, నోటీసులు



న్యూఢిల్లీ: వివాదాస్పద ఐఏఎస్ ట్రైనీ పూజా ఖేద్కర్‌పై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చర్యలకు దిగింది. సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత కోసం మోసపూరితంగా సర్టిఫికెట్లు పొందిన అభియోగాలపై ఆమెపై శుక్రవారంనాడు కేసు నమోదు చేసింది. సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్-2022కు సంబంధించి ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేసేందుకు, భవిష్యత్ పరీక్షల నుంచి డిబార్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు షోకాజ్ నోటీసును కూడా పూజా ఖేద్కర్‌కు పంపింది. సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2022లో ఉత్తీర్ణత కోసం పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ పలు అవకతవకలకు పాల్పడినట్టు తమ విచారణలో తేలిందని ఒక ప్రకటనలో యూపీఎస్సీ తెలిపింది. తన పేరు, తల్లి, తండ్రి పేరు, ఫోటో, సంతకం, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, చిరునామా మార్చడం, నకిలీ గుర్తింపు వంటివి మోసపూరితంగా పొందినట్టు తమ విచారణలో వెల్లడైందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా ఆమెపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు దిగడం, 2022 సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం, భవిష్యత్ పరీక్షల నుంచి డిబార్ చేయడం వంటి చర్యలతో పాటు పూజా ఖేద్కర్‌కు నోటీసులు వంటి చర్యలను ప్రారంభించినట్టు ఆ ప్రకటనలో తెలిపింది.

## ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, జూలై -19: ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఓదెల మండలం కొలనూరు గ్రామం చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 13 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి నుంచి ఓదెల వయా కొత్తపల్లి, కొలనూరు వరకు వెళ్ళే రోడ్డును, కోటి 56 లక్షల వ్యయంతో నిర్మించిన కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రులు ప్రారంభించారు.

అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రులు, అక్కడ తిరుమల ఆయిల్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే 170 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రుల బృందం శంకుస్థాపన చేసి అనంతరం కాల్వ శ్రీరాంపూర్ రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఆయిల్ పామ్ సాగు అంతర్ పంటల సాగు, వాటితో వచ్చే ఆదాయం వంటి పలు అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతు గత సంవత్సరం నుంచి 8 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నామని, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్



డిపార్ట్మెంట్ అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. నీటి పారుదల, విద్యుత్ రంగం, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.రైతులకు రుణ మాఫీ చేయాలనే సంకల్పంతో రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతుల ఖాతాలలో మాఫీ సొమ్ము జమ చేశామని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ఇప్పటి వరకు 2500 ఎకరాల వరకు మాత్రమే జరిగిందని , ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ విస్తీర్ణం 10 వేల ఎకరాలకు పెరగాలని, ఆసక్తి గల రైతులందరిని ఆయిల్ పామ్ దిశగా మళ్ళించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, రైతులు పొద్దు తిరుగుడు అంతర్ పంట క్రింద వేస్తే ఇదే కంపెనీ మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

శనివారం, జులై 20, 2024


## పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావంతో ఈసీకి సవాలే

భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియకు మూలస్తంభమైన లోక్‌సభ ఎన్నికలు, కఠినమైన రాజకీయ ప్రచారానికి, శక్తివంతమైన ఎన్నికల డైనమిక్స్‌కు దృశ్యకావ్యం. రాజకీయ ప్రచారంలో నైతికతను, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం, భారత ఎన్నికల కమిషన్ ఎదుర్కుంటున్న అతి పెద్ద సవాళ్లు. డిజిటల్ ప్రభావం పెరిగేకొద్దీ, ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడుకోవడంలో, రాజకీయ ప్రయోజనాల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం పాత్ర కీలకం. ప్రకటనల ఖర్చును పర్యవేక్షించడం, కంటెంట్‌ను ధృవీకరించడం, న్యాయమైన పారదర్శక ఎన్నికల వాతావరణాన్ని పెంపొందించడానికి రూపొందించిన మార్గదర్శకాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండేలా చూసుకోవడం కూడా ఇందులో భాగమే. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం దేశం సిద్ధమవుతున్న సమయంలో, సాంప్రదాయక ఆన్-ది-గ్రౌండ్ ప్రచారాలు ఇంకా డిజిటల్ వ్యూహాల ప్రభావం కొత్త ఎత్తులకు చేరుకుంది. పొలిటికల్ అడ్వర్టైజింగ్ అనేది అభ్యర్థులు ప్రజలకు చేరువ అవ్వాలని చేసే ప్రయత్నం. ముఖ్యంగా ఏమి చేయబోతున్నాం, ఎలా చేయబోతున్నాం అనే విషయాలు ప్రజలకు తెలియజేయడం ఇందులో భాగమే!! ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి సాధారణంగా ప్రకటనలను ఉపయోగిస్తారు. ముఖ్యంగా తమకే ఓటు వేయమని ఓటర్లను కోరుతూ ఉంటారు. తమకు అనుకూలమైన అంశాలను మాత్రమే కాకుండా.. ప్రత్యర్థి చేసే పనులపై వ్యతిరేకత తీసుకుని రావడానికి కూడా ప్రయత్నిస్తారు. గతంలో, రాజకీయ పార్టీ ప్రచార ప్రకటనలు న్యూస్ పేపర్ ప్రకటనలు, బిల్‌బోర్డులు, బ్రోచర్‌లు, రేడియో, టీవీ ప్రకటనలు, ఈ మెయిల్‌ల రూపంలో ఉండేవి. అయితే ఇటీవలి సంవత్సరాలలో సోషల్ మీడియాను రాజకీయ ప్రచారం కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రచారాలను నిర్వహించేందుకు బలమైన సోషల్ మీడియా బృందాలను తయారు చేసుకున్నాయి. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ఇంటర్నెట్ వినియోగదారులలో ఒకటి. మిలియన్ల మంది ఓటర్లతో కనెక్ట్ కావడానికి రాజకీయ పార్టీలు, సోషల్ మీడియా, ఇంకా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఎక్కువగా ఉపయోగించుకున్నాయి. ఎన్నికల ప్రచార వ్యూహాలలో, రాజకీయ కథనాలను రూపొందించడంలో, వాటిని వ్యాప్తి చేయడంలో, ఇంకా ఈ డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, ఆలోచనల-ఆదర్శాల యుద్ధభూమిగా మారుతోంది. జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలో రాజకీయ ప్రకటనల డేటాను, మెటా యాడ్ లైబ్రరీ నుండి సేకరించాము. మా అధ్యయనం డేటాబేస్ జాబితాలోని మొదటి 10 పేజీలపై దృష్టి సారించి, ఃఖ, కాంగ్రెస్, వైసీపీ అనుకూలంగా ప్రకటనలను ప్రదర్శించే అనధికారిక పేజీలను ఫిల్టర్ చేసి, ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ఈ పేజీల నుండి పోస్టులను వేరు చేసి, ఒక మిలియన్ కంటే ఎక్కువ ఇంటరాక్షన్‌లు ఉన్నవాటిని శాంపిల్ చేసాము. మెటా యాడ్ లైబ్రరీ అనేది యాడ్ పారదర్శకత కోసం సమగ్రమైన, శోధించదగిన డేటాబేస్. ఖర్చుపై, రీచ్ పై ఇంకా ఫండింగ్ ఎంటిటీలతో సహా మెటా టెక్నాలజీలలో వారు చూసే ప్రకటనల గురించి వివరణాత్మక సమాచారాన్ని వినియోగదారులకు ఇది అందిస్తుంది. సామాజిక సమస్యలు, ఎన్నికలు లేదా రాజకీయాలకు సంబంధించిన ప్రకటనల అదనపు సమాచారాన్ని కూడా అందిస్తుంది, ఈ ప్రకటనలు యాక్టివ్‌గా ఉన్నా లేదా నిష్క్రియంగా ఉన్నా వాటిని ఏడేళ్ల పాటు యాడ్ లైబ్రరీలో నిల్వ చేస్తుంది. టాప్ 100 పేజీలలో ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలకు సంబంధించిన టాప్ ప్రాక్సీ పేజీల జాబితాను, వారు ఖర్చు చేసిన మొత్తం ఇంకా వాటి ర్యాంకింగ్‌లను చూడండి టాప్ ప్రాక్సీ పేజీలలో, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఇంకా భారతీయ జనతా పార్టీకి అనుబంధంగా పేజీలను మేము గమనించాము. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి అనుబంధం ఉన్న టాప్ 4 ప్రాక్సీ పేజీలను, అలాగే భారతీయ జనతా పార్టీతో అనుబంధం ఉన్న ఒక ప్రాక్సీ పేజీని, ప్రకటనలు ఫేస్‌బుక్ పేజీలలోని పోస్టుల ద్వారా షేర్ అయిన కంటెంట్‌ను మేము సమగ్రంగా విశ్లేషించాము. జూఖీఅఖని రెండవ సారి అధికారంలోకి తీసుకురావడానికి ఎ-ఖంఅ సీఎం జగన్‌తో చాలా సన్నిహితంగా పనిచేసింది. ఈ సమన్వయం అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో ప్రణాళికాబద్ధమైన కంటెంట్ ప్రకటన, పంపిణీపై నియంత్రణ, ఒకే రకమైన కంటెంట్ ను ప్రమోట్ చేస్తున్న తెలివైన ప్రచార వ్యూహాన్ని స్పష్టం చేస్తుంది. నాయుడుని విమర్శించడానికి, జగన్ ఎజెండాను ప్రచారం చేయడానికి ఈ ప్రకటన సృజనాత్మక అంశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుం 'ప్రశ్నిస్తున్న తెలంగాణ' అనేది ఫిబ్రవరి 12, 2024న క్రియేట్ చేసిన మరో పేజీ. ఈ పేజీలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ వ్యతిరేక ప్రకటనలే ఉన్నాయి. నరేంద్ర మోదీ, బీజేపీ పార్టీలకు మద్దతు ఇస్తూ ప్రచారం చేసే ప్రకటనల కంటే ఎక్కువ. ఃఖీ పార్టీకి వ్యతిరేకమైన కంటెంట్‌తో కొన్ని ప్రకటనలు కూడా ఉన్నాయి. ఈ పేజీ వెబ్‌సైట్‌కి లింక్ చేశారు. ఈ వెబ్‌సైట్ ఏకైక లక్ష్యం కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉండడమే స్వతంత్ర సంస్థల నేతృత్వంలో, ఒక పారదర్శక భాగస్వామ్య ప్రక్రియ ద్వారా, ఆన్లైన్ ప్రకటనలకై నిర్దిష్ట నియామావళిని రూపొందించాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. మెటా ప్రతిస్పందన రాజకీయ పార్టీలు, వాటి ప్రాక్సీ పేజీలు మెటా యాడ్ సిస్టమ్‌ను ఎలా ఉపయోగించుకుంటాయో హైలైట్ చేస్తూ మేము మెటాని సంప్రదించాము, అలాగే ఈ సమస్యపై వారి స్పందనను కోరాము. మెటా ప్రతినిధి ఇమెయిల్ ద్వారా ఇలా ప్రత్యుత్తరం ఇచ్చారు, "మేము ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించబడిన ప్రకటనలపై చర్యలు తీసుకుంటాము. మా ప్రమాణాలను పాటించడంలో పదేపదే విఫలమైతే ప్రకటనదారుపై జరిమానాలు విధించే అధికారం కూడా మాకు ఉంది. ఎన్నికలు లేదా రాజకీయాల గురించి ప్రకటనలను ప్రదర్శించాలనుకునే వ్యక్తులు తప్పనిసరిగా అధికార ప్రక్రియ ద్వారా వెళ్లాలి. మా ప్లాట్‌ఫారమ్‌కు వర్తించే అన్ని చట్టాలకు ప్రకటనదారు లోబడి ఉండి, వాటిని ఉల్లఘిస్తే ప్రకటనదారే బాధ్యత వహించాలి." ఇటీవలి భారత సార్వత్రిక ఎన్నికలలో, అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు డిజిటల్ ప్రకటనలపై ఎక్కువగా దృష్టి సారించాయి, ప్రాక్సీ పేజీలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. మెటా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రకటనలను అమలు చేయడానికి భారీ మొత్తం ఖర్చు చేయబడింది, ఇది డిజిటల్ ప్రచారానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అయితే, రాజకీయ ప్రకటనల ఖర్చు, కంటెంట్‌కు సంబంధించి పారదర్శకత ఇంకా జవాబుదారీతనం లేకపోవడం ఆందోళనలను రేకెత్తించింది. తరచుగా, సోషల్ మీడియాలో తప్పుడు సమాచార ప్రచారం ప్రబలంగా నడుస్తుంది, ఇది ఖచ్చితంగా పరిశీలించాల్సిన అంశం.

# ధీమా లేని బీమా.. చేయూతనివ్వని 'త్రిఫ్ట్'

## చేనేత వార్పు సాపుతున్న నేత కార్మికులు

## ఎన్ని పథకాలున్నా కానరాని సంక్షేమం



భూదానపోచంపల్లి : 'దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించలేదు' అన్న చందంగా మారింది చేనేత సంక్షేమ పథకాల అమలు తీరు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రకటిస్తున్నా.. అధికారుల మధ్య సమన్వయం కొరవడి క్షేత్రస్థాయిలో ఆ పథకాలు కార్మికుల దరి చేరడంలేదు. దీంతో కార్మికుల్లో నిరాశ, నిస్పృహలు అలుముకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరడం లేదు. నేతన్నలకు ఆర్థికంగా చేయూత అందించేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ స్కీం వారికి భరోసా కల్పించలేదు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందే తప్ప ఆచరణలో పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. త్రిఫ్ట్ స్కీం ఉన్నట్టా, లేనట్టా? అన్న సందేహాన్ని కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. చేనేత కార్మికులు క్రమం తప్పకుండా తమ వాటాధనం చెల్లిస్తున్నా ప్రభుత్వం నుంచి సహకారం కొరవడింది. ప్రభుత్వం రెండింతలు జమ చేసి ఆరు నెలలుగా రూ.15 కోట్ల మేరకు చెల్లించాల్సి ఉన్నా ఆ ఊసే లేదు. జిల్లాలోని 11,099 మంది చేనేత కార్మికులు త్రిఫ్ట్ పథకంలో చేరగా వారంతా డబ్బుల కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. చేనేత కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 జూన 24న భూదానపోచంపల్లిలో త్రిఫ్ట్ పథకాన్ని ప్రారంభించింది. కార్మికులు తమ వేతనం నుంచి 8 శాతం వాటాను రికరింగ్ డిపాజిట్(ఆర్‌డీ) అకౌంట్-1లో జమచేస్తే ప్రభుత్వం ఆ మొత్తాన్ని రెండింతలు అనగా 16 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను కార్మికుడి ఖాతాలో జమచేస్తుంది. కార్మికుడు పనిచేసిన నెల వేతనం నుంచి గరిష్టంగా రూ.12వేలు, అనుబంధ కార్మికులు రూ.800, రూ.600 చొప్పున బ్యాంకులో జమచేసుకోవచ్చు. మూడేళ్ల తర్వాత జమచేసిన మొత్తాన్ని కార్మికుడు డ్రా చేసుకోవచ్చు. అదేవిధంగా మరమగ్గాలకైతే కార్మికులు గరిష్టంగా నెలకు రూ.1000, అనుబంధ కార్మికుడు రూ.600 జమచేస్తే ప్రభుత్వం అంతే మొత్తంలో ఆర్‌డీ-2 ఖాతాలో జమచేస్తుంది. కాగా లబ్ధిదారులకు 8 నెలలుగా డబ్బులు రావడం లేదు. జిల్లాలో జియోట్యాగింగ్ కలిగిన మగ్గాలు 6,070 ఉన్నాయి. వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మొత్తం 11,099 మంది త్రిఫ్ట్ పథకంలో చేరారు. వీరందరూ నెలకు సుమారు రూ.కోటి 80 లక్షలకు పైగా తమ ఖాతాల్లో జమ చేస్తున్నారు. ప్రభుత్వం రెండింతలుగా జమచేసి ఎనిమిది నెలలుగా రూ.15 కోట్ల మేరకు చెల్లించాల్సి ఉంది. వీరికి 2023 అక్టోబరు నెల నుంచి డబ్బులు రావడం లేదు. అదేవిధంగా జిల్లాలో చేనేత కార్మికులతో పాటు మరో 1,011 మంది పవర్‌లూమ్ కార్మికులు త్రిఫ్ట్ పథకంలో చేరారు. వీరికి కూడా సుమారు రూ.45 లక్షల మేరకు బకాయిలు జమ చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన(ఎనహెచడీసీ) ద్వారా నూలుపై 10శాతం సబ్సిడీ అందజేస్తోంది. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నూలు, ముడి సరుకులపై 40శాతం రాయితీ ఇస్తూ మొత్తంగా 50శాతం సబ్సిడీ కల్పిస్తామని ప్రకటించింది. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించింది. కానీ ఈ పథకం అమలులో ఇబ్బందులు కార్మికులకు శాపంగా మారాయి.కార్మికుడు కొనుగోలు చేసిన నూలుపై సబ్సిడీ డబ్బులు ఖాతాలో జమ కావాలంటే కనీసం రెండు, మూడు నెలలు పడుతోంది. దీంతో చేనేత కార్మికులు నానాటికీ పెరిగిపోతున్న నూలు ధరలకు మగ్గం నేసేందుకే జంకుతున్నారు. నేరుగా తమ ఖాతాల్లోకి సబ్సిడీ పడాలని డిమాండ్ చేస్తున్నారు. చేనేత కార్మికుడు మరణిస్తే బునకర్ యోజన పథకం కింద ఆర్థికసాయం లభించేది. కొన్నిసార్లు ఆపద్బంధు కింద ఆర్థికసాయం అందజేసేవారు. వీటితో పాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజ న, ప్రధానమంత్రి సురక్షాబీమా యోజనా పథకాలున్నా అవి ఆశించిన స్థాయిలో లబ్ధి చేకూర్చడం లేదు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది చేనేత, పవర్‌లూం కార్మికులు ఉన్నారు. సహకార, సహకారేతర రంగాల్లోని ప్రతి ఒక్కరికీ బీమా వర్తింపచేయాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు మగ్గాల జియోట్యాగింగ్‌ను ప్రామాణికంగా తీసుకుంటోంది. ప్రధానంగా నేతన్నకు చేయూత (త్రిఫ్ట్) పథకాన్ని జియోట్యాగింగ్ కలిగిన వారికే వర్తింపజేస్తోంది. అలాకాకుండా వృత్తితో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ చేనేత బీమా వర్తింపచేసేలా పథకాన్ని రూపకల్పన చేయాలని కార్మికులు కోరుతున్నారు.

## 'ఆసరా' పింఛన్లలో అక్రమాలు

సిరిసిల్ల : నిరుపేద కుటుంబాలకు జీవనం సాగించే క్రమంలో కాస్తా చేయూతగా నిలవాలని, దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు పింఛన్లు అందిస్తోంది. గతంలో కొద్ది మొత్తంలోనే పింఛన్ అందించేవారు. గత ప్రభుత్వ హయాం నుంచి పింఛన్ డబ్బులు పెరగడంతో పింఛన్ పొందడానికి డిమాండ్ పెరిగింది. ప్రభుత్వం ఆసరా పేరుతో వయోవృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులు, బీడీ టేకేదార్లు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, వితంతువులు, హెచ్ఐవీ, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ వ్యాధిగ్రస్థులకు ఇలా 11 రకాలుగా ప్రభుత్వం చేయూత పథకం కింద పింఛన్లను అందిస్తోంది. సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు ప్రామాణికంగా ఉన్నా అసరా పథకానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆసరా పింఛన్లు రెండు రకాలుగా అందుకుంటున్న వారు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ పొందిన తరువాత పెన్షన్‌తో పాటు ఆసరా పెన్షన్లు కూడా పొందుతున్న వారు ఉన్నారు. ఈ క్రమంలోనే 2018 వరకు రేషన్ కార్డు అర్హత ఉండగా తరువాత దశల వారీగా ఆధార్ లింక్ చేయడంతో రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఆసరా పింఛన్లలో దాగిన అక్రమాలు బయటపడుతున్నాయి. జిల్లాలో తాజాగా 71 మంది డబుల్ పింఛన్లు, ఉద్యోగ విరమణ తరువాత రెండు పింఛన్లు పొందుతున్న వివరాలు బయటపడ్డాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆధార్ లింక్‌తో భర్త ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగానే భార్యకు పింఛన్ పొందడం, భర్త మరణించిన తర్వాత భర్తకు సంబంధించిన పింఛన్‌తో పాటు ఆసరా పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగంలో కుటుంబసభ్యులు ఉన్నా ఇంట్లో తల్లిదండ్రులు పెన్షన్ పొందడం వంటివి వెలుగు చూశాయి. ఆధార్ లింక్ ద్వారా అక్రమ పింఛన్‌లు రాష్ట్ర స్థాయిలో వెలికితీసి జిల్లాకు పంపించారు. జిల్లాలో 71 మంది నుంచి రూ. 63 లక్షల 10 వేల 136 పింఛన్ డబ్బులను రికవరీ చేసే దిశగా నోటీసులు సిద్ధం చేశారు. కొందరికి నోటీసులు కూడా జారీ చేసిన క్రమంలో నోటీసుల ప్రక్రియ నిలిపివేస్తూ సీఎస్ శాంతికుమారి అధికారులకు సూచనలు చేయడంతో నిలిచిపోయింది. రికవరీ కేవలం ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే వరకు మాత్రమే ఉంటుందని తెలిసింది. అసెంబ్లీ సమావేశాల్లో అక్రమ పింఛన్లపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలో కూడా ఆసరా పింఛన్లలో అనేక అక్రమాలు బయటపడ్డాయి. ప్రధానంగా బీడి కార్మికుల పింఛన్లలో అవకతవకలు వెలుగు చూశాయి. సిరిసిల్ల మున్సిపాలిటీల్లోనే 200 మంది ఖాతాల్లో అక్రమంగా డబ్బులు పడుతున్న విషయాన్ని గుర్తించారు. కొందరికి బీడి పింఛన్ వస్తున్నట్లు ప్రొసీడింగ్‌లు ఉన్నా డబ్బులు రానీ పరిస్థితి ఉంటే ప్రొసీడింగ్‌లు లేకుండానే వేరే వారి ఖాతాల్లో డబ్బులు జమ అయిన సందర్భాలు ఉన్నాయి.

# యూరోపియన్ యువత వైపరీత్యం




యూరోపియన్ దేశాలలో యువ ఓటర్లు మితవాద పార్టీల వైపు ఎందుకు మొగ్గుతున్నారు? వాతావరణ మార్పును నియంత్రించే విషయమై తమ ప్రభుత్వాల నిష్క్రియాపరత్వం పట్ల ఆగ్రహంగా ఉన్న యూరోపియన్ యువజనులు, మానవాళిని మహా సమస్యలపాలు చేస్తున్న వాతావరణ విపత్తును ఉపేక్షిస్తున్న పార్టీలకే ఎందుకు ఓటు వేశారు? ఏమిటీ వైరుధ్యం? అంతకంతకూ వేడెక్కుతూ, తీవ్ర ప్రమాదంలో పడుతున్న ధరిత్రి పరిరక్షణపై ఆ యువ ఓటర్ల రాజకీయ నిర్ణయం ఎలాంటి ప్రభావాన్ని చూపనున్నది? యూరోపియన్ పార్లమెంటుకు గత నెలలో జరిగిన ఎన్నికలలో 30 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఓటర్లు ఎఎఫ్‌డి (జర్మనీ), నేషనల్ ర్యాలీ (ఫ్రాన్స్), వోక్స్ (స్పెయిన్), ది బ్రదర్స్ ఆఫ్ ఇటలీ (ఇటలీ), వ్లామ్స్ బెలాంగ్ (బెల్జియం), ఫిన్స్ పార్టీ (ఫిన్లాండ్) తదితర కరడుగట్టిన మితవాద పార్టీలకే ఓటు వేశారు. 2019 ఎన్నికలలో పర్యావరణవాద పార్టీలకు ఓటు వేసిన యువ ఓటర్లు 2024లో చాల వరకు పచ్చి మితవాద పార్టీలకు మద్దతునిచ్చారు. ఈ పరిణామాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? వాతావరణ మార్పును నియంత్రించేందుకు చేపట్టవలసిన చర్యల ఆవశ్యకతను యూరోపియన్ యువత ఎందుకు గుర్తించడంలేదు? పర్యావరణ పరిరక్షణ కంటే నిరుద్యోగిత, వలస సమస్యల పరిష్కారానికే వారు అగ్రప్రాధాన్యమిస్తున్నారా? మితవాద పార్టీలు సైతం వాతావరణ మార్పును అదుపు చేసేందుకు ఇప్పటికే అమలులో ఉన్న ప్రక్రియలను కొనసాగిస్తాయని వారు విశ్వసిస్తున్నారా? వాస్తవమేమిటంటే తీవ్ర, వినాశనకర వాతావరణ వైపరీత్యాలతో యూరోపియన్ దేశాలూ మిగతా ప్రపంచ దేశాల వలే బాగా ప్రభావితమవుతున్నాయి. కర్బన ఉద్గారాలను తగ్గించడంలోను, ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పారిశ్రామిక యుగ పూర్వ స్థాయికి కంటే 1.5 డిగ్రీ సెంటీగ్రేడ్ మాత్రమే ఎక్కువగా ఉండేలా పరిమితం చేయడంలోను యూరోపియన్ దేశాలు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టడం లేదన్నది కూడా వాస్తవమే. ఈ పరిస్థితుల్లో బాగా వేడెక్కుతోన్న భూగ్రహం, వినాశనకర పర్యావరణాన్ని వారసత్వంగా పొందే యువజనులు, తమ శ్రేయస్సుకు హానికరంగా వాటిల్లుతున్న ఆ పరిణామాల పట్ల ఆందోళన చెందుతున్నారు. తమ భవిష్యత్తు విషయమై కలత చెందుతున్నారు. వాతావరణ మార్పు విషమిస్తోంది. ఈ సమస్యను, కాదు సంక్షోభాన్ని గతంలో వలే కేవలం పర్యావరణవాద పార్టీలు, వామపక్షాలు మాత్రమే పట్టించుకుంటే సరిపోదు. అధికారానికి వస్తున్న రాజకీయ పక్షాలు అన్నీ దాన్ని పరిష్కరించేందుకు విధిగా పూనుకోవాలి. వాతావరణ మార్పుపై మితవాద పార్టీల వైఖరిని గమనిస్తే ఆ పరిణామాన్ని అవి పూర్తిగా నిరాకరించడంలేదు. కాకపోతే దాన్ని పట్టించుకుంటున్న తీరులో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. అయితే ఆ మార్పు ఆశాజనకంగా లేదు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు అనివార్యంగా చేపట్టే ఇబ్బందికరమైన, కఠినమైన చర్యల పట్ల మరింత ప్రతిఘటన ఉంటుంది. డచ్ రాజకీయ పక్షం ఫ్రీడమ్ పార్టీనే తీసుకోండి. మాంసాహారం తినాలా వద్దా, విమానంలో ప్రయాణించాలా లేక పెట్రోల్, డీజిల్ కార్లలో వెళ్లాలా తదితర విషయాలపై ప్రజల నిర్ణయాలనే కానీ బ్రస్సెల్స్ (ఈయు ప్రధాన కార్యాలయం ఉన్న బెల్జియం రాజధాని)లోని అధికారుల ఆదేశాలను కాదని ఫ్రీడమ్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల ప్రజలపై మరింత ఆర్థిక భారం పడిందని ఆ మేనిఫెస్టో నిరసన వ్యక్తం చేసింది. శిలాజ ఇంధనాలపై పన్నుల భారాన్ని తగ్గించాలని సూచించింది. శిలాజ ఇంధనాల నుంచి పునరుద్ధరణీయ ఇంధన వనరులకు మారేందుకు ఇతర మితవాద పార్టీలు కూడా తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశాయి. రైతులోకంలోను వ్యతిరేకతలు వ్యక్తమవుతున్నాయి. క్రిమిసంహారక మందుల వినియోగాన్ని యూరోపియన్ రైతులు వ్యతిరేకిస్తున్నారుబీ పశు గణాన్ని తగ్గించుకోవాలన్న ప్రతిపాదన వారి ఆమోదం పొందడం లేదుబీ మాంసాహారం తీసుకోవాలా వద్దా అనే ఉద్వేగాత్మక విషయమై నెలకొన్న వివాదం మొదలైన వాటిపై మితవాద పార్టీలు ఒకే తీరులో ప్రతిస్పందిస్తున్నాయి. ఇప్పటికే గ్రీన్ డీల్ (వాతావరణ మార్పు పర్యవసానాలను సమర్థంగా ఎదుర్కొనేలా ఆర్థిక వ్యవస్థలను రూపొందించేందుకు 2020లో యూరోపియన్ యూనియన్ దేశాలు అమోదించిన విధానాలు) బలహీనపడింది. వాతావరణ మార్పు నియంత్రణ కంటే జాతీయ పారిశ్రామిక ప్రయోజనాలను కాపాడుకోవడమే ప్రాధాన్యం పొందుతోంది. యూరోపియన్ యువజనులు వాతావరణ మార్పును నియంత్రించేందుకు చేపట్టే కఠిన చర్యలను సమర్థిస్తారా లేక జీవన వ్యయాన్ని భారం చేయని, ఇంధన ధరలు పెంచని, తమకు ఇష్టమొచ్చిన రీతిలో ప్రయాణించేందుకు వెసులుబాటునిచ్చే పరిష్కారాలనే ఎంచుకుంటారా? ఇదే ఇప్పుడు మనముందున్న ప్రశ్న. వాతావరణ మార్పును తక్షణ ప్రాతిదికన నియంత్రించవలసి ఉన్నది. ఆ సంక్షోభ తీవ్రత అటువంటిది. ఐరోపాతో సహా సంపన్న దేశాలు తమ కర్బన ఉద్గారాలను తగ్గించలేదు. మరి ఈ పరిస్థితులలో యూరోపియన్ ప్రభుత్వాల నిర్ణయాలు పెరుగుతోన్న భూతాపాన్ని తగ్గించగలుగుతాయా? వర్తమాన ఐరోపాలో మరొక వైరుధ్యం కూడా ఉన్నది. అది పారిశ్రామిక ప్రపంచమంతటా ఉన్నది. ఇతర దేశాల నుంచి వలస వచ్చినవారు తమ ఉద్యోగాలను స్వాయత్తం చేసుకుంటున్నారని యూరోపియన్ యువత ఆందోళన చెందుతున్నది. తత్కారణంగానే వారు మితవాద రాజకీయ పక్షాల వైపు మొగ్గుతున్నారు. వలసకారులను అనుమతించకూడదని ఈ మితవాద పార్టీలు ఏనాటి నుంచో డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని పక్షాలు అయితే బహిరంగంగానే జాతి వివక్షను చూపుతున్నాయి. వాస్తవమేమిటంటే తమ ఆర్థిక వ్యవస్థల పటిష్ఠ నిర్వహణకు వలస వచ్చిన శ్రామికులు, నిపుణుల సేవలు ఐరోపాకు అవసరం. వలసకారులు లేకుండా ఐరోపా మన లేదు. తమ పంటల సాగుకు, రైళ్లను నడిపేందుకు, ఫ్యాక్టరీలలో పని చేసేందుకు, నగరాలను శుభ్రం చేసేందుకు ఇతర దేశాల నుంచి వచ్చే వారి అవసరం ఐరోపాకు ఎంతైనా ఉన్నది. 2020లో 8.70 కోట్ల మంది అంతర్జాతీయ వలసకారులు ఐరోపాలో నివశిస్తున్నారని 'వరల్డ్ మైగ్రేషన్ రిపోర్ట్-2024' వెల్లడించింది. 2015లో కంటే ఇది 16 శాతం అధికం. సరే, అక్రమ వలసకారుల గురించి ప్రస్తావించక తప్పదు. వీరు ఎంత మంది ఉంటారన్న విషయమై కచ్చితమైన అంచనా లేదు. ఐరోపాకు వీరు ఎంత అధిక సంఖ్యలో వస్తున్నారంటే చేరిన గమ్యాలలో స్థానికులను సైతం స్థానభ్రంశం చేస్తున్నారు. వాతావరణ మార్పు పర్యవసానాలు కూడా వేనవేల మందిని నిర్వాసితులను చేస్తున్నాయి. దీనివల్ల కూడా వలసలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే వాతావరణ మార్పును నియంత్రించడంలో యూరోపియన్ దేశాలు ఎట్టి పరిస్థితులలోను అలసత్వం చూపకూడదు. ఆ నిర్లక్ష్యం వల్ల యూరోపియన్లే కాకుండా విశాల ప్రపంచ ప్రజలు కూడా మరింతగా చిక్కుల్లో పడతారు. వాటిల్లే విపత్తులను ఎదుర్కోవడం వారికి కష్టమవుతుంది. డోనాల్డ్ ట్రంప్ వచ్చే నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికలలో ఈయన మళ్లీ విజయం సాధించే అవకాశమున్నది. అమెరికాలో కూడా వాతావరణ మార్పు నియంత్రణపై విముఖత బాగా ఉన్నది. వలసకారులపై వ్యతిరేకత పెరుగుతోంది. ఈ రెండు అంశాలు అమెరికా సమాజంలో విద్వేష ధోరణులకు ఎంతైనా ఆస్కారమిస్తున్నాయి. ఏతావాతా మన ప్రపంచం సమస్యల సుడిలో కొట్టుమిట్టాడుతోంది.

# పీఎంగారు అపాయింట్ మెంట్ ఇవ్వండి : జగన్ లేఖ



**విజయవాడ, జూలై :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారినప్పటి నుంచి హత్యలు, దాడులు, అకృత్యాలు పెరిగిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వైసీపీ అధ్యక్షుడు లేఖ రాశారు. పాలన కోసం వినియోగించాల్సిన అధికార యంత్రాగాన్ని ప్రత్యర్థులను వేధించడానికి వాడుతున్నారని అందులో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యంత్రాంగాన్ని పూర్తిగా రాజకీయ వేధింపుల కోసం వాడుతున్నారని ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నడి రోడ్డుపై ఓ యువకుడు హత్య ఉదంతాన్ని వివరించారు. ప్రజలతోపాటు అఖిల భారత సర్వీస్ ఉద్యోగులకు కూడా వేధింపులు తప్పడం లేదని ఇప్పటి వరకు దాదాపు 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని తెలిపారు. ప్రధాని మోదీకి గురువారం రాత్రి లేఖ రాసిన జగన్ అందులో ఏం ఫిర్యాదు చేశారంటే...." ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపైగా వ్యక్తులపై హత్యాయత్నాలు జరిగాయి. ప్రభుత్వ వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యాయత్నం చేశారు. వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. ముఖ్యంగా ఊళ్లలో టీడీపీ అరాచకాలు భరించలేక పాతికవేల కుటుంబాలు ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాయి. రోజూ జరిగే దౌర్జన్యాలు, దోపిడీలు, దాడులు సరేసరి" అని లేఖలో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని టార్గెట్ చేసుకొని మాత్రమే పాలన సాగుతోంది. ప్రజలకు మేలు జరిగే పాలన అందివ్వడం లేదని ఆరోపించారు జగన్. రాజకీయాల్లో వైసీపీ అనే పార్టీ ఉండకూడదనే లక్ష్యంతోనే దాడులు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రభుత్వ పెద్దల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అంతా ఏకమైన ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు నుంచే రెడ్‌బుక్ పేరుతో అధికారులను, ప్రత్యర్థులను బెదిరించారని ఇప్పుడు దాన్నేఅమలు చేస్తున్నారని ఆరోపించారు జగన్. చాలా ప్రాంతాల్లో రెడ్‌బుక్ హోర్డింగ్స్ పెట్టి మరీ దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులు చేయాలని శ్రేణులకు సంకేతాలు ఇవ్వడం, అడ్డుకోవద్దని అధికారులకు సూచనలు రెండూ ఒకే సారి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరిగిన ఘర్షణలపై కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు జగన్. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దిగజారుతున్నాయని ఇక్కడ వాస్తవ స్థితిగతులు వివరించేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ప్రధానమంత్రిని జగన్ కోరారు. ఏపీలో రాజ్యాగబద్ధ సంస్థలు సక్రమంగా పని చేయడం లేదని ప్రజలకు రక్షమ లేకుండా పోయిందని భయానక వాతావరణం ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి నేటి వరకు వైసీపీ కార్యకర్తలతోపా ఓటు వేయని వారిపై, ఆస్తులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. వైసీపీ తరపున పోటీ చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలకే రక్షణ లేకుండా పోయిందని వారిపై కూడా దాడులు జరుగుతున్నాయని వివరించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి నివాసం వద్ద జరిగిన ఘటనలు ప్రధానమంత్రికి వివరించారు జగన్. ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న టీడీపీ శ్రేణులను అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిశ్చేష్టులై ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపీలకే రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజలపై దాడులు చిన్నారులపై అఘాయిత్యాలు నిత్యకృత్యమైపోతున్నాయని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఉన్మాదులు రెచ్చిపోయి ప్రత్యర్థులపై పగ సాధిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఏపీని విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దామని... శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కాపాడామన్నారు జగన్. ఇప్పుడు హత్యలు, మానభంగాలు, కక్షపూరిత దాడులు తప్ప ప్రజలకు జరుగుతున్న మేలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# చిక్కుల్లో ఎంవీవీ ప్రాజెక్టులు



**విశాఖపట్టణం, జూలై :** రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు అసలు సిసలు సినిమా చూపిస్తోంది కూటమి ప్రభుత్వం. విశాఖలో ప్రముఖ రియల్టర్‌గా 30 ఏళ్లపాటు కష్టపడి నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం మనుగడే ప్రశ్నార్థకం చేస్తూ ఉచ్చు బిగిస్తోంది ప్రభుత్వం. రియలర్ట్‌గా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చిన ఎంవీవీ.. 2019లో అనూహ్యంగా విశాఖ ఎంపీగా ఎన్నికయ్యారు. రాజకీయాల్లోకి వచ్చిన రెండేళ్లలోనే వైసీపీ తరపున విశాఖ టికెట్ దక్కించుకున్న ఎంవీవీ? ప్రస్తుత విశాఖ ఎంపీ భరత్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, మాజీ జేడీ లక్ష్మినారాయణ వంటి ఉద్దండులను ఓడించారు. నమ్మకస్తుడైన రియలర్ట్‌గా ఆయనకున్న పేరు 2019 ఎన్నికల్లో ఎంవీవీకి బాగా పనికొచ్చిందని చెబుతుంటారు. అందుకే ఆ ఎన్నికల్లో నగరంలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ గెలిచినా, ఎంపీగా స్థానంలో ఎంవీవీ విజయం సాధించారు. ఇదంతా గతమైనా? ఆ గతంలో ఎంవీవీ వ్యవహరించిన తీరే ఇప్పుడు ఆయన వ్యాపారాలను ప్రమాదంలో పడేసిందని చెబుతున్నారు.రాష్ట్రంలోనే ఖరీదైన నగరం? పైగా అప్పటి ప్రభుత్వం పరిపాలనా రాజధానిగా చేయాలనుకున్న ప్రాంతం కావడంతో విశాఖలో రియల్ వ్యాపారాన్ని తనకు అనుకూలంగా మలచుకోవాలనుకున్నారు ఎంవీవీ? చేతిలో అధికారం ఉండటంతో విలువైన ప్రభుత్వ భూములను? వివాదాల్లో ఉన్న ప్రైవేటు స్థలాలను దక్కించుకుని రియల్ వెంచర్లు, భారీ టౌన్‌షిప్పులు నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇలా ఒక్క విశాఖ నగరంలో దాదాపు 20 ప్రాజెక్టులను స్టార్ట్ చేశారు ఎంవీవీ. ఐతే తన ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి మాజీ ఎంపీపై పలు వివాదాలు, ఆరోపణలు ఉన్నాయి. ఐతే గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వమే ఉండటంతో ఆయనను ఎవరూ టచ్ చేయలేకపోయారు. ఎంపీగా ఎంవీవీ చెప్పిందే శాసనం అన్నట్లు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వ్యవహరించడంతో ఆయన ప్రాజెక్టులు చకచకా ముందుకు సాగిపోయాయి. ఐతే ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టులన్నీ చిక్కుల్లో పడ్డాయి.నగరంలోని ఓ పోలీసు ఉన్నతాధికారి స్థలాన్ని కాజేశారనే ఆరోపణలు ఎదుర్కొన్న ఎంవీవీ.. కూర్మన్నపాలెంలో 11 ఎకరాల్లో చేపట్టిన భారీ హౌసింగ్ ప్రాజెక్టుపైనా కొత్తగా వివాదం మొదలైంది. ఈ ప్రాజెక్టులో భూ యజమానులకు కామన్ ఏరియాతో కలిపి కేవలం 14 వేల 400 చదరపు అడుగుల ఫ్లాట్లు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. 500 కోట్ల రూపాయల ప్రాజెక్టులో యజమానులకు ఇచ్చిన వాటా కేవలం 0.96% మాత్రమేనని చెబుతున్నారు. అంటే మొత్తం ప్రాజెక్టు విలువలో 99 శాతం మాజీ ఎంపీ ఎంవీవీయే కొట్టేశారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రాజెక్టుపై గతంలో వైసీపీ నేత విజయసాయిరెడ్డి కూడా ఆరోపణలు చేయడంతో చిక్కుల్లో పడ్డారు ఎంవీవీ?కూర్మన్నపాలెం ప్రాజెక్టే కాకుండా ఎంవీవీ, ఆయన వ్యాపార భాగస్వాములు చుట్టూ ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తన ప్రాజెక్టు కోసం సిరిపురం రహదారిని మూసివేయ్యడం, హయగ్రీవ భూములను బలవంతంగా లాక్కోవడం, క్రిస్టియన్ సంస్థ సీబీసీఎన్‌సీ భూముల్లో అక్రమ నిర్మాణాలపైనా వివాదాలు ఎంవీవీ వ్యాపారాలకు ముప్పుగా మారాయి.వాస్తవానికి కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుంచే ఎంవీవీపై తిరుగుబాటు మొదలైంది. ప్రభుత్వం యాక్షన్ తీసుకోడానికి ముందే ప్రజలే స్వచ్ఛందంగా ఎంవీవీ అక్రమాలపై రోడ్డెక్కారు. ఫలితాలు విడుదలవుతున్న సమయంలోనే ఎంవీవీ మూసివేసిన రహదారిని ప్రజలే తెరిపించారు. ఈ క్రమంలోనే సిరిపురం వద్ద ఎంవీవీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ది పీక్ ప్రాజెక్ట్'ను నిలిపేయాలని స్టాప్ ఆర్డర్ జారీ చేసింది జీవీఎంసీ. ఇక ఆ భూముల్లో మైనింగ్‌కు సంబంధించి అక్రమంగా తవ్వకాలు, పేలుళ్లు చేపట్టారని మైనింగ్ శాఖ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులపై ఏ క్షణంలోనైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు.మొత్తానికి ప్రస్తుతం ఎంవీవీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్ని ప్రాజెక్టుల భవిష్యత్ ప్రమాదంలో పడ్డాయంటున్నారు. చాలా వాటికి అనుమతులు లేకపోవడం, కొన్నిచోట్ల నిబంధనలు అతిక్రమించడంతో వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయడం కష్టమేనంటున్నారు. ఇదే జరిగితే 30 ఏళ్లుగా ఆయన నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం కుప్పకూలిపోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. దీన్ని గ్రహించిన మాజీ ఎంపీ ప్రభుత్వ పెద్దలను మంచి చేసేందుకు రాయబారాలు నెరుపుతున్నట్లు తెలుస్తోంది. ఐతే ఎంవీవీ కోసం ఎవరూ లాబీయింగ్ చేయొద్దని టీడీపీ అధిష్టానం తేల్చి చెప్పేయడంతో జిల్లా నేతలు కూడా చేతులెత్తేశారంటున్నారు. మొత్తానికి మాజీ ఎంవీవీ కష్టాలు ఎదుర్కోక తప్పని పరిస్థితి కనిపిస్తోందంటున్నారు.

# గోదావరిలో పెరుగుతున్న వరద




**రాజమండ్రి, జూలై :**ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలకు గోదావరిలోకి భారీగా వరదనీరు చేరుతోంది. ఈ క్రమంలోనే వరద ఉధృతి పెరుగుతుండడంతో అప్రమత్తమయ్యారు అధికారులు.. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం పది అడుగులకు చేరింది. గత మూడు రోజులుగా 9.5 అడుగుల వద్ద నిలకడగా ఉన్న నీటిమట్టం గురువారం ఉదయం నాటికి పెరిగింది. ఇది మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఇన్‌ఫ్లో 1.53 లక్షల క్యూసెక్కులు రాగా అవుట్‌ఫ్లో 1.43లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. పంటకాలువల ద్వారా 8,700 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గోదావరిలో వరద ఉధృతి పెరుగుతుండడంతో అధికారులు లంక గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద పది అడుగులుకు మించి పెరిగే అవకాశాలున్నందున సముద్రంలోకి 2లక్షల క్యూసెక్కులకు పైబడి వరద నీరు వదలాలని చూస్తున్నారు. అందుకని లంక గ్రామాల్లోకి వరద వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆయా మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ, పోలీసు, ఫైర్, వైద్యఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, హార్టీకల్చర్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా, అంబేడ్కర్‌కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్లు వరదలు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.అఖండ గోదావరి నుంచి వరద ఉధృతి బాగా పెరుగుతుండడంతో ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద భారీగా వరద నీరు చేరుతోంది. ఇప్పటికే పది అడుగుల నీటి మట్టం స్థాయికి చేరుకున్న వరదనీరు రెండురోజుల్లో మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి దిగువకు గురువారం సాయంత్రం నాటికి 1,43,829 లక్షల క్యూసెక్కుల వరద నీరు వదలడంతో గౌతమి, వశిష్ట, వైనతేయ, వృద్ధగౌతమి నదీపాయల్లో వరద ఉరకలెత్తి క్రిందకు పారుతోంది. ఈ నదీపాయలు మొత్తం అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఉండడంతో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ ఇప్పటికే అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలో కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు, ముమ్మిడివరం, అమలాపురం, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ముంపు సమస్య ఉండడంతో లంక గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి నదీపాయల కరకట్టలకు సంబందించి పటిష్టతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. గత ఏడాది వరదల సమయంలో పలు చోట్ల ఏటిగట్లు బలహీనంగా మారడంతో అక్కడ యుద్ధప్రాతిపదికన ఇసుక బస్తాలుతో బలపరిచి ఊపిరి పీల్చుకున్నారు. గత ఏడాది మూడుసార్లు వరదలు విరుచుకుపడడంతో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వశిష్ట నదీపాయను ఆనుకుని రాజోలు ప్రాంతంలో ఉన్న ఎడమ కరకట ?ట చాలా బలహీనంగా ఉన్నట్లు గత ఏడాదే అధికారులు గుర్తించారు. అయితే అప్పట్లో ఇసుక బస్తాల ద్వారా గట్టును బలపరిచినా అది చాలా అదువుగా ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉంటే పలు ప్రాంతాల్లో నదీపాయలను ఆనుకుని తవ్విన అక్రమ ఆక్వాచెరువుల వల్ల ఏటిగట్లు బాలా బలహీనంగా మారాయని, ఈ ఏడాది కూడా జిల్లాకు వరదల తాకిడి ఎక్కువ ఉండే అవకాశాలున్నందున ఎక్కడైతే కరకట్టలు బలహీనంగా ఉన్నాయో ఆప్రాంతాన్ని గుర్తించి పటిష్టపరచాలని లేకుంటే 2004లో శానపల్లిలంక వద్ద గండి పడి ఎంతటి నష్టాన్ని చవిచూశామో అటువంటి పరిస్థితులు పుపరావృతం అయ్యే అవకాశాలున్నాయని లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

# అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్




**విజయవాడ, జూలై :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో ఆచితూచి అడుగులు వేస్తుంది. ఇటు టీడీపీ మద్దతు కేంద్రంలో అవసరం. దానిని నొప్పించకుండా అడుగు ముందుకు వేయాలి. మెప్పిస్తూనే ఒప్పించి తమ పనని పూర్తి చేసుకోవాలి. అలాగని పార్టీకి విధేయులైన వారినే ఎంపిక చేయాలి. ఇక శాసనమండలిలో ఏ ఒక్కటి ఖాళీ అయినా అది కూటమి ఖాతాలోనే పడుతుంది. స్థానిక సంస్థలు, పట్టభద్రులు ఎమ్మెల్సీ స్థానాలను పక్కన పెడితే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన ప్రతి సారీ కూటమి అభ్యర్థులే దానిని సొంతం చేసుకుంటారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీ అయినా అంతే. అన్నీ కూటమి ఖాతాలోనే పడతాయి. బలాబలాలను చూస్తే ఒక్క ఎమ్మెల్సీ పోస్టు కూడా వైసీపీకి ఈ ఐదేళ్లలో దక్కే అవకాశం లేదు భవిష్యత్ లో ఖాళీ అయ్యే పోస్టులను మిత్రపక్షాలకు కూడా పంచాల్సిన పరిస్థితి టీడీపీది. జనసేన, బీజేపీకి కూడా 29 అసెంబ్లీ స్థానాలు ఉండటంతో వాటిని కాదని చంద్రబాబు తమ అభ్యర్థులను బరిలోకి దింపరు. అదే సమయంలో ఖాళీ అవుతున్న పోస్టులలో కొన్ని జనసేనకు, మరికొన్ని బీజేపీకి విధిగా ఇవ్వాల్సి ఉంటుంది. జనసేన విషయానికి వచ్చే సరికి అది పూర్తిగా పవన్ కల్యాణ్ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఆయన నిర్ణయమే ఫైనల్ కావడంతో ఆయన అనుకున్న వారికి ఎమ్మెల్సీ ఛాన్స్ దక్కుతుంది. ఇక టీడీపీ సంగతి చెప్పాల్సిన పనిలేదు. గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల కోసం కష్టపడిన నేతలతో పాటు సామాజికవర్గాల సమతూకంతో చంద్రబాబు ఎమ్మెల్సీ పదవులకు ఎంపిక చేస్తారు. వీరిద్దరి విషయంలో ఒక స్పష్టత అయితే ఉంది. ఆరెండు పార్టీల్లో ఆశావహులు కూడా ఎక్కువగానే ఉన్నారుజకానీ బీజేపీ అందుకు పూర్తి వ్యతిరేకం. కేంద్ర నాయకత్వం నిర్ణయం మేరకే ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. అయితే శాసనమండలి అంటే విధేయత, ట్రాక్ రికార్డును ఖచ్చితంగా చూస్తారు. ఇటీవల జరిగిన ఎన్నికల్ల నరసాపురం పార్లమెంటు సీటును శ్రీనివాసవర్మకు పార్టీని నమ్ముకున్నందుకే ఇచ్చారు. అలాగే మంత్రి పదవి విషయంలో సత్యకుమార్ పేరు ఖరారయిందంటే అది కమలం పార్టీలో ఆయనకున్న ట్రాక్ రికార్డును చూసే. మిగిలిన నేతలను పక్కన పెట్టి వీరిద్దరినీ ఎంపిక చేసిందంటే తాము పార్టీ విధేయులకు, జెండామార్చకుండా ఏళ్ల నుంచి భుజాన మోసిన నేతలకే ప్రయారిటీ ఇస్తామని కేంద్ర నాయకత్వం చెప్పకనే చెప్పింది. దీన్ని బట్టి చూస్తే బీజేపీకి భవిష్యత్ లో దక్కే ప్రతి పదవిలోనూ కూర్చుండబోయేది పార్టీలో మంచి బ్యాక్ గ్రౌండ్ ఉన్న నేతలే అని వేరే చెప్పాల్సిన పనిలేదు. ఈ పరిస్థితుల్లో మాజీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ పదవి రావచ్చని అంచనాలు వినపడుతున్నాయి. ఆయన ఇటీవల రాజమండ్రి అసెంబ్లీ సీటు ఆశించినా దక్కలేదు. దీంతో ఆయన మొన్నటి ఎన్నికల్లో పోటీ చేయలేదు. పార్టీతో సుదీర్ఘ అనుబంధంతో పాటు ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్ గ్రౌండ్ కూడా సోము వీర్రాజుకు ఉండటంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశాలున్నాయంటున్నారు. అలాగే మరో నేత బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్థన్ రెడ్డి కూడా రేసులో ఉండటం గ్యారంటీ అంటున్నారు. విష్ణు కూడా హిందూపురం పార్లమెంటు స్థానం, కదిరి అసెంబ్లీ స్థానాన్ని ఆశించారు. కానీ దక్కలేదు. వీరంతా గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. దీంతో భవిష్యత్ లో కూటమి తరుపున బీజేపీకి దక్కే ఎమ్మెల్సీ స్థానాలకు వీరిద్దరి పేర్లు ఖరారవ్వడం గ్యారంటీ అని చెబుతున్నారు. ఒకరు ఉభయ గోదావరి, మరొకరు రాయలసీమ ప్రాంతం కావడంతో మరో ప్లస్ పాయింట్ అని చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందన్నది.

# 10నర్సాపురం ఎంపీడీవో మిస్సింగ్ కేసు

## - కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



**విజయవాడ:** పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న మండల వెంకటరమణ అదృశ్యమైన నేపథ్యంలో ఆయన కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలను తీవ్రతరం చేశారు.ఎంపిడివో కృష్ణాజిల్లా కానూరు మండలం మహదేవపురంలో నివాసం ఉంటారు. ఈనెల 15వ తేదీన ఉదయం 11 గంటల ప్రాంతంలో తనకు మచిలీపట్నంలో ఒక ముఖ్యమైన పని ఉందని వెళ్లి వస్తానని భార్యకు చెప్పి తను వచ్చేసరికి కొంత ఆలస్యం కావచ్చని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లారు. 15వ తేదీ అర్థరాత్రి సమయంలో తన చిన్న కుమారుడికి వాట్సాప్ ద్వారా లెటర్ రాసిపెట్టి తనకు ఉద్యోగపరమైన ఇబ్బందులు ఉన్నాయని, అలాగే ఇతర సమస్యలు ఉన్నాయని తెలియజేస్తూ షేర్ చేశాడు. ఆ సమాచారం చూసిన వెంటనే చిన్న కుమారుడు తెల్లవారుజాము 03:00 గంటల సమయంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసారు.పోలీసులు వెంటనే స్పందించి ఆ తెల్లవారుజామునే ఒక బృందాన్ని మచిలీపట్నం రైల్వే స్టేషన్ కి పంపించడం జరిగింది. రైల్వే స్టేషన్ కి వెళ్లిన బృందానికి అక్కడ 15వ తారీకు మధ్యాహ్నం 02:30 నిమిషాల సమయంలో విజయవాడ వెళ్లడానికి టికెట్ తీసుకున్న రమణ రావు ను సీసీ కెమెరా ద్వారా గుర్తించడం జరిగింది. ఆ తదుపరి సీసీ కెమెరాలు ఆధారం చేసుకుని ప్రతి రైల్వే స్టేషన్ లో క్షుణ్ణంగా తనిఖీ చేసుకుంటూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు.ఒకవైపు సీసీ కెమెరాలను ఒక బృందం పరిశీలిస్తూ ఉండగా, మరొక బృందం ఆయన యొక్క కాల్ డీటెయిల్స్ ను, గూగుల్ మ్యాపింగ్ ను అనుసరించి మధురానగర్ వద్ద దిగడాన్ని, ఆ ప్రదేశంలో సంచరించినట్లు గుర్తించారు. తదుపరి అతని యొక్క రెండవ ఫోన్ 15-16వ తేదీ మధ్యరాత్రిలో చివరి ఆక్టివిటీ ఏలూరు కాలువ దగ్గర గుర్తించడంతో ఆయనకున్న వ్యక్తిగత కారణాలు దృష్ట్యా ఆత్మహత్య చేసుకోవచ్చేమో అనే అనుమానంతో ఏలూరు కాలువ చుట్టుపక్కల ప్రాంతాలను ఎన్డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.ఈ కేసు దర్యాప్తు,గాలింపు చర్యలు కృష్ణాజిల్లా ఎస్పీ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 4 డిఎస్పీలు, 4 సీఐలు 15 మంది ఎస్సైలు, 150 మంది సిబ్బంది పాల్గొంటున్నారు.

# కుటుంబంపై దాడి..వృద్దురాలు మృతి..ముగ్గురికి తీవ్ర గాయాలు



**తిరుపతి:** తిరుపతి నగరం రాయల్ నగర్ లో జరిగిన ఘటన కలకలం రేపింది. ఒక కుటుంబంపై గుర్తు తెలియని దుండగులు కత్తితో చేసిన దాడిలో ఒకరు మృతి చెందారు. ముగ్గురుకి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనతో నగరం ఉలిక్కిపడింది. దుండగులు బాలికను గొంతు కోసి మరో బాలికపై, తల్లిపై కత్తులతో దాడి చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆసుపత్రికి తరలించారు. బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ఘటన స్థలానికి చేరుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మీడియాతో మాట్లాడుతూ రాయల్ నగర్ లో మర్డర్ జరిగిన సంఘటన ప్రాంతాన్ని పరిశీలించాం. మర్డర్ కు సంబంధించి కొన్ని క్లూస్ దొరికాయన్నారు. బసవయ్య అండ్ కంపెనీ ఓనర్ శ్రీనివాసులు కుటుంబంపై దాడి చేశారని, శ్రీనివాసులు ఇంట్లో లేని సమయంలో దాడి చేసారని అన్నారు. శ్రీనివాసులు తల్లి జయలక్ష్మిపై కత్తితో అతి కిరాతకంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాసులు చిన్న కుమార్తె నియాతిపై కత్తితో దాడి చేశారని తెలిపారు.డ్రైవింగ్ క్లాస్ కు వెళ్ళి తిరిగి వచ్చిన శ్రీనివాసులు భార్య సురక్ష, పెద్ద కుమార్తె ప్రేరణ పైనా కత్తితో దాడి చేసి గాయపరచారన్నారు.దాడి చేసిన తర్వాత నిందితుడు బురఖా లో తప్పించుకున్నట్లు సిసి కెమెరాలో ఫుట్టేజ్ లభించాయని చెప్పారు. కుటుంబ తగాదాలే కారణమని అనుమానిస్తున్నారు. త్వరలో కేసు మిస్టరీ ఛేదించి నిందితులను అదుపులో తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఘటనపై ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పందించారు. రాయల్ నగర్ ఘటన బాధాకరం. నిందితుడు విచక్షణారహితంగా దాడికి పాల్పడినట్లు ఘటనను చూస్తే తెలుస్తోంది. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి. ఇలాంటి ఘటనలు తిరుపతిలో పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

# వెబ్ సైట్ లో నీట్ మార్కులు




**న్యూఢిల్లీ, జూలై :** నీట్–యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై భారత సర్వోన్నత న్యాయస్థానం జులై 18న పిటిషన్లను విచారించింది. పరీక్ష కేంద్రం, నగరాల వారీగా అభ్యర్థుల మార్కులకు సంబంధించిన ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. జులై 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. పరీక్ష ప్రక్రియ, సమగ్రతను పారదర్శకతను నిర్ధారించడానికి కేంద్రాల వారీగా మార్కుల నమూనాలను వెల్లడించాలని, అయితే విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని ధర్మాసనం సూచించింది. 'నీట్‌– యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. విచారణ సందర్భంగా సీజేఐ చంద్రచూడ్ గత 3 సంవత్సరాలుగా నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత వివరాలపై ప్రశ్నలు సంధించారు. 2022లో 17,64,570 మంది, 2023లో 20,38,526 మంది, 2024లో 23,33,297 మంది హాజరయ్యారు. 2022తో పోల్చితే దాదాపు 33 శాతం మంది అధికంగా 2024లో పరీక్షకు హాజరయ్యారు. అలాగే టాప్ స్కోర్‌లోనూ గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. 550–720 మార్కుల స్కోర్ చేసే అభ్యర్థుల సంఖ్య కూడా 5 రెట్లు పెరిగిందని సీనియర్ న్యాయవాది నరేంద్ర హుడా విచారణ సమయంలో ఎత్తి చూపారు. ఇది పేపర్ లీకేజీని సూచించగలదా అని సీజేఐ చంద్రచూడ్ ఆయనను ప్రశ్నించారు. హుడా సమాధానం చెబుతూ.. దీనిని రెడ్ ఫ్లాగ్‌గా పరిగణించి, తదుపరి విచారణను అభ్యర్థించారు. అలాగే పిటిషనర్లకు వచ్చిన కనీస మార్కులపై సమాచారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. సొలిసిటర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం కేవలం131 మంది విద్యార్థులు మాత్రమే నీట్ రీ–టెస్ట్ కోరుతున్నట్లు సమాచారం. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నట్లు నిరూపితం అయితే తప్ప.. రీటెస్ట్ పెట్టేందుకు ఆదేశించలేమని కోర్టు వెల్లడించింది. పలు అంశాలపై చర్చించిన ధర్మాసనం తదుపరి విచారణను జులై 22వ తేదీకి వాయిదా వేసింది. అదే రోజు తీర్పు కూడా వెలువడే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 3,712 పోస్టుల భర్తీకి నిర్వహించిన కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ ఎగ్జామినేషన్ 2024 (టైర్–1)కు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ కీ విడుదలైంది. ఈ మేరకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) ప్రకటన విడుదల చేసింది. ఎస్ఎస్‌సీ సీహెచ్ఎస్ఎల్ఈ 2024 పరీక్ష ఆన్‌లైన్‌లో జులై 1 నుంచి 11 వరకు దేశవ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. అభ్యర్థులు తమ రోల్ నంబర్, పాస్‌వర్డ్ నమదు చేసి సమాధానాల కీ, రెస్పాన్స్ షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కీపై అభ్యంతరాలు లేవనెత్తేవారు రూ.100 రుసుముతో జులై 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో తెలియజేయాలని తెలిపింది.

# రేవంత్ కు పెరిగిన గ్రాఫ్




**హైదరాబాద్, జూలై :** రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఇబ్బంది పడతారని విపక్ష పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్ రెడ్డి వల్ల అవుతుందా అన్న ప్రశ్నలు ఎక్కువగా వినిపించాయి. కానీ రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని పార్లమెంట్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేను లోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని బావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. అందుకే రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరగడం ఖాయమని అనుకోవచ్చు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో.. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని అనుకోవచ్చు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తు?న్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ ను పట్టించుకోలేదు. వారి ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరాయి. అలాగే మరికొన్ని హామీల అమలు విషయంలో ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోందన్న అంచనాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో.. రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా గోల్ కొట్టారని అనుకోవచ్చు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి మిస్ కానివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీతో తెరపైకి వచ్చేస్తున్నారు. వచ్చే నెలన్నర పాటు ఆయన ఈ జాతర నిర్వహిస్తారు. మొత్తం సమస్యలన్నింటినీ పరిష్కరించేసుకుని.. పాజిటివ్ వైబ్స్ ను పెంచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నయి. అయితే ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త సమస్యలు వచ్చి పడే అవకాశం ఉంది.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా... రారా



**హైదరాబాద్, జూలై :** అటు కాంగ్రెస్? ఇటు బీఆర్ఎస్?. మధ్యలో ఎమ్మెల్యేలు? తెలంగాణ పొలిటికల్ స్క్రీన్‌పై టగ్ ఆఫ్ వార్ పొలిటికల్ సీన్ ఆసక్తిరేపుతోంది. బీఆర్ఎస్ శాసనసభాపక్షం విలీనమే టార్గెట్‌గా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ? తన టార్గెట్‌ను చేరుకోడానికి డెడ్‌లైన్‌గా ఈ నెల 24ను ఎంచుకుందని తాజా సమాచారం. దీంతో బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయింది. ఎమ్మెల్యేలు వరుసగా చేజారుతున్న పరిస్థితుల్లో శాసనసభాపక్షం విలీనమయ్యే పరిస్థితులు తెచ్చుకోకూడదనే ఉద్దేశంతో? మిగిలిన ఎమ్మెల్యేలను కాపాడుకునే మార్గాలను అన్వేషిస్తోంది. జులై 24 టెన్షన్‌తో బీఆర్ఎస్ హైఅలర్ట్‌లో ఉందంటున్నారు. ఈ నెల 24న శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆలోగా బీఆర్ఎస్ శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని టార్గెట్ పెట్టుకుంది కాంగ్రెస్ హైకమాండ్. సీఎం రేవంత్‌రెడ్డికి ఈ విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో? వరుసగా ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించినా? గత నెల రోజులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వలసలు జోరందుకున్నాయి. ప్రస్తుతం 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కి బైబై చెప్పేసి? అధికార పార్టీతో చేతులు కలిపారు. వీరిపై అనర్హత వేటు వేయించాలని బీఆర్ఎస్? తమ పార్టీలో చేరిన వారు అనర్హతకు గురికాకుండా ఉండాలంటే బీఆర్ఎస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పావులు కదుపుతున్నాయి. గత పదేళ్లలో రెండు సార్లు ఇలా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకుని కాంగ్రెస్, టీడీపీ శాసనసభా పక్షం విలీనమైనట్లు ప్రకటించారు మాజీ సీఎం కేసీఆర్. ఇప్పుడు ఆయన చూపిన మార్గంలోనే నడుస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై గురిపెట్టారు. కాంగ్రెస్ టార్గెట్ చేరుకోడానికి సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. గత వారం గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, మరికొందరు ఈ లిస్టులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ శాసనసభాపక్షం విలీనం కావాలంటే 2/3వ వంతు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరాల్సివుంది. అంటే 38 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది ఆ పార్టీని వీడాల్సి వుంటుంది. ఇప్పటికే 10 మంది ఎమ్మెల్యే హస్తం గూటికి చేరడంతో ఇంకా 16 మందిపై ఫోకస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఐతే ఈ 16 మందిని కాపాడుకోడానికి విశ్వప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో దాదాపు సగం మందిని చేర్చుకోవాలని కాంగ్రెస్? ఒక్కరినీ కూడా వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ వ్యూహ ప్రతివ్యూహాలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎంతలా ప్రయత్నించినా.. రోజుకో ఎమ్మెల్యే కారు దిగేస్తుండటంతో జులై 24లోగా ఏం జరుగుతుందనే ఆసక్తి ఎక్కువవుతోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరుపైనా ఉత్కంఠ ఏర్పడుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత కేవలం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి మాత్రమే అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్? ఆ తర్వాత రెండుసార్లు జరిగిన అసెంబ్లీ సెషన్స్‌కు హాజరుకాలేదు. ఇప్పుడు ఆ పార్టీ శాసనసభాపక్షమే లేకుండా చేస్తామని కాంగ్రెస్ సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో.. తమ ఎమ్మెల్యేలను కాపాడుకోడానికైనా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెడతారా? లేదా.. ఫామ్ హౌస్‌కే పరిమితమవుతారా? అన్నది సస్పెన్స్‌గా మారింది. మొత్తానికి జులై 24 టెన్షన్ బీఆర్ఎస్‌లో వణుకు పుట్టిస్తుండగా, కాంగ్రెస్ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రాజకీయం రక్తికడుతోంది

# ఇందిరమ్మ ఇళ్లకు గైడ్ లైన్స్




**హైదరాబాద్, జూలై :** తెలంగాణలో ఇన్నాళ్లు రుణమాఫీపై పెద్ద చర్చ సాగింది. ఎప్పుడు ఇస్తారు. ఎవరికి ఇస్తారు. విధివిధానాలు ఏంటనే అనుమానాలు ప్రజల్లో ఉండేవి. అయితే మూడు రోజుల క్రితం విధివిధనాలు ఖరారు కావడంతో ఇప్పుడు అందరి ఫోకస్ మరో ప్రభుత్వం పథకంపై పడ్డాయి. అదే ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హతలు ఏంటీ ప్రభుత్వం తీసుకొచ్చే విధివిధానాలు ఏంటనే అంశంపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. అయితే ఈ విషయంలో లబ్ధిదారుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని మాట గట్టిగా వినిపిస్తోంది. ఇంటి విస్తీర్ణం 400 ఎస్‌ఫ్‌టీకి ఏమాత్రం తగ్గకుండా ఉండేలా రూల్స్ ఫ్రేమ్ చేయాలని భావిస్తోంది. ప్రస్తుతానికి కనీసం 60 చదరపు గజాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయనుంది. ఇందులో హాల్, కిచన్, మరుగుదొడ్డి, ఒక బెడ్‌రూం ఉండేలా ప్లాన్ చేయనున్నారు. రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇళ్ల నిర్మాణాలపై విధివిధానాలు ఖరారు చేయనున్నారు. ఇప్పటికే దీనిపై ప్రభుత్వం ఇతరరాష్ట్రాల్లో ఉన్న ఇళ్ల నిర్మాణల పాలసీలను పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకుంది. ప్రత్యేక అధికారుల బృందం అక్కడ అధ్యయనం చేసి వచ్చారు. అయితే ఏ రాష్ట్రంలో కూడా ఇళ్ల నిర్మాణం ఖర్చు మొత్తం ప్రభుత్వం భరించడం లేదని... కొంతమాత్రమే ఇస్తున్నాయని నివేదికలో అధికారులు వెల్లడించారు. తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో ఇప్పుడు కట్టించబోయే ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే అమలు అవుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో 300 ఎస్ఎఫ్‌టీ కంటే తక్కువ ఉన్న ఇళ్లకు నిధులు మంజూరు చేయడం లేదు. దాన్ని కంటే ఎక్కువ ఉంటేనే నిధులు ఇస్తున్నారు. అందుకే రేవంత్ సర్కారు 400 చదరపు అడుగులను బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ పేరుతో 560 ఎస్ఎఫ్‌టీ స్థలంలో ఇళ్లు నిర్మించి ఇచ్చింది. అలాంటివి లబ్ధిదారులకు నిర్మించి ఇవ్వాలంటే ప్రభుత్వంపై ఆర్థిక భారం భారీగా పడనుంది. అందుకే కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రజల అభిప్రాయం ప్రకారం మధ్యస్తంగా విధివిధానాలు ఖరారు చేయనున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఒకే విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆలస్యమవుతుందని భావించే వాళ్లు సొంతగా నిర్మించుకోవచ్చని కూడా చెప్పనుంది. గతంలో ఒకసారి ప్రభుత్వ ఇళ్ల పథకంలో లబ్ధి పొందిన వాళ్లు కూడా మరోసారి దరఖాస్తులు చేసుకున్నారు. అలాంటి వారు మొన్నటి ప్రజాపాలన కార్యక్రమంలో 80 లక్షలపైగా దరఖాస్తులు సమర్పించారు. అలాంటి వారిని ఈస్రి తప్పించాలని భావిస్తున్నారు. ఒకే గదిలో ఉంటున్న వారిని అనర్హులుగా ప్రకటిస్తారు. విశాలంగా ఉండి పైకప్పు పక్కా నిర్మాణం కాకపోతే మాత్రం వారు అర్హులు అవుతారు. అయితే ఇంకా ఇది ఫైనల్ కాదని మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# బ్రతుకు దెరువు కోసం డ్రగ్స్




**హైదరాబాద్, జూలై :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ భూతాన్ని అరికట్టేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. అయినా సరే పలువురు నైజీరియన్?లు హైదరాబాద్?ను అడ్డాగా చేసుకొని డ్రగ్స్ దందా కొనసాగిస్తున్నారు. ఇటీవల నార్సింగ్ పిఎస్ పరిధిలో పోలీసులు చేదించిన డ్రగ్స్ రాకెట్?లో అనేక సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ డ్రగ్స్ దందా మొత్తం నైజీరియా టు హైదరాబాద్ వయా ఢిల్లీ బెంగళూరు?గా నడిచినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంలో నైజీరియాకు చెందిన ఓనోహ బ్లెస్సింగ్ అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. అయితే పోలీసుల రిమాండ్ రిపోర్ట్?లో ఒనూహా గురించి కీలక అంశాలు ప్రస్తావించారు. నైజీరియా నుండి వస్తున్న డ్రగ్స్?ను దేశవ్యాప్తంగా చాలా మెట్రో నగరాలకు ఈమె ద్వారానే డ్రగ్ సరఫరా అవుతున్నాయి. ఇంటర్ వరకు చదువుకున్న ఓనుహా?కు ఒక తమ్ముడు ఉన్నాడు. తన తండ్రి నైజీరియాలో బస్ డ్రైవర్?గా పని చేస్తున్నాడు. కుటుంబం ఆర్థిక సమస్యలతో సతమతమవుతుంది. ఈమెకు 2017లో ఫేస్?బుక్ ద్వారా బ్లెస్సింగ్ అనే నైజీరియన్ మహిళ పరిచయమైంది. బెంగళూరులో స్థిరపడిన బ్లెస్సింగ్ స్థానికంగా ఒక బట్టల దుకాణాన్ని ఏర్పాటు చేసుకుంది. ఫేస్?బుక్ ద్వారా ఇద్దరికీ పరిచయం అయింది. తనను ఆర్థికంగా ఆదుకోవాలని ఓనుహ కోరటంతో రమ్మని చెప్పింది. అనేక ప్రయత్నాల ద్వారా వీసా పొందిన ఒనహా 2018లో బెంగళూరుకు చేరుకుంది. అక్కడ బ్లెస్సింగ్ తో కలిసి బట్టల దుకాణంలో పనిచేసింది. తనను బెంగళూరుకు రప్పించేందుకు మూడు లక్షల రూపాయలు ఖర్చు అయిందని బ్లెస్సింగ్ ఓనుహతో చెప్పింది. తన బట్టల దుకాణంలో పనిచేస్తూ వచ్చిన జీతాన్ని ఓనూహా బ్లెస్సింగ్?కు ఇచ్చేది. అదే సమయంలో మరో నైజీరియన్ ఎబూకా పరిచయం అయ్యాడు. తాను డ్రగ్స్ వ్యాపారంలో ఉన్నానని తనకు సహకరిస్తే పదివేల రూపాయల కమిషన్ ఇస్తానని చెప్పాడు. ఇదే సమయంలో బ్లెస్సింగ్?కు వివాహం కుదరటంతో ఆమె బట్టల దుకాణాన్ని క్లోజ్ చేసి నైజీరియా వెళ్ళిపోయింది. దీంతో తన ఖర్చులకు మరో మార్గం లేక డ్రగ్స్ వ్యాపారంలోకి దిగినట్లు పోలీసుల ముందు ఒనుహా ఒప్పుకుంది. తనను ఆర్థికంగా ఆదుకున్న బ్లెస్సింగ్ పేరును తన పేరు జోడించుకుంది. అలా 2018 నుండి ఎబుకతో కలిసి డ్రగ్స్ వ్యాపారంలోకి దిగింది. ఇతర దేశాల నుండి వస్తున్న డ్రగ్స్?ను ఢిల్లీకి వెళ్లి తీసుకువచ్చే బాధ్యతను ఒనుహాకు అప్పగించాడు. వెళ్లిన ప్రతిసారి తనకు కమిషన్ రూపంలో పదివేల రూపాయలు ఇచ్చేవాడు. ఈతరణంలోనే నార్సింగ్ పోలీసులకు పట్టుబడింది. ఢిల్లీ నుండి తీసుకొచ్చిన డ్రగ్స్?ను బండ్లగూడ సన్ సిటీలోని ఒక అపార్ట్మెంట్?లో డ్రగ్ పెడ్లర్?లకి డిస్ట్రిబ్యూట్ చేస్తున్న క్రమంలో పోలీసులు రైడ్ చేశారు. ఈ కేసులో మొత్తం 20 మందిని పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరిలో ఏడుగురు డ్రగ్ పెడ్లర్లు కాగా 13 మంది కన్స్యూమర్లుగా ఉన్నారు. వీరిలో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ కూడా ఉన్నాడు.

# ఫైర్ బ్రాండ్ లా మెదక్, మహబూబ్ నగర్ ఎంపీలు



**హైదరాబాద్, జూలై :**తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు బీజేపీ ఎంపీలు హాట్‌టాపిక్‌గా మారారు. ప్రొటోకాల్ పాటించడం లేదని ప్రతిపక్షం బీఆర్ఎస్ నానా రాద్ధాంతం చేస్తూ?స్పీకర్ కు ఫిర్యాదులు చేస్తుంటే.. ఆ ఇద్దరు మాత్రం ప్రొటోకాల్ పాటించని అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. నియోజకవర్గాల్లో తమకు తెలియకుండా అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేది లేదంటూ వార్నింగ్‌లిస్తున్న ఆ ఇద్దరు ఎంపీల్లో ఒకరు సీనియర్ నేత, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ? అయితే మరొకరు ఫైర్ బ్రాండ్ నాయకుడు, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు. ఈ ఇద్దరు లీడర్లు ప్రొటోకాల్‌పై బీఆర్ఎస్‌కు భిన్నంగా ఢీ అంటే ఢీ అంటూ అధికారులకు చుక్కలు చూపిస్తుండటమే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ సొంత జిల్లా మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికైన డీకే అరుణ నెలరోజుల్లోనే అధికారులకు మాస్ వార్నింగ్‌లిస్తూ తన ప్రతాపం చూపుతున్నారు. ప్రతిపక్ష ఎంపీ అయినా, నియోజకవర్గంలో తనకు ఆహ్వానం లేకుండా ఏ కార్యక్రమం చేయకూడదని హుకుం జారీ చేస్తూ అధికారులను హడలెత్తిస్తున్నారు డీకే అరుణ. సుదీర్ఘ రాజకీయ, పరిపాలనా అనుభవం ఉన్న అరుణ స్పీడ్‌ను అధికారులు తట్టుకోలేకపోతున్నారు. వాస్తవానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. దీంతో గత ఏడు నెలలుగా ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రొటోకాల్ వివాదాలు ఏవీ లేవు. కానీ, లోక్‌సభ సభ్యురాలిగా అరుణ గెలిచిన తర్వాత ప్రొటోకాల్ రగడ మొదలైంది. ఈ మధ్య జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు వచ్చారు. కానీ, ఎంపీగా అరుణకు ఆహ్వానం పంపలేదు అధికారులు. దీనిపై కన్నెర్ర చేసిన ఎంపీ?. ప్రొటోకాల్ పాటించని అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారట? దీంతో తప్పు తెలుసుకున్న జిల్లా అధికారులు తప్పైపోయిందని అంగీకరించడంతో శాంతించారు ఎంపీ డీకే అరుణ. ఇదేవిధంగా మెదక్‌లోనూ ఎంపీ రఘునందన్‌రావు అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఫైర్‌బ్రాండ్ లీడర్ అయిన రఘునందన్ మాటల మాంత్రికుడు. తన వాగ్ధాటితో ఎదుట వ్యక్తులను ఆత్మరక్షణలోకి నెట్టేసే రఘునందన్ ప్రొటోకాల్ పాటించని అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నట్లు చెబుతున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్క మెదక్‌లో మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. మిగిలిన ఆరు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేరికతో కాంగ్రెస్ బలం రెండుకు పెరిగింది. నియోజకవర్గంలో ఎక్కువగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండటం వల్ల ఇక్కడ తరచూ ప్రొటోకాల్ వివాదాలు తలెత్తుతున్నాయి. గెలిచిన ఎమ్మెల్యేలకు బదులుగా ఓడిన కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతుండటం, వేదికపై వారే పెత్తనం చలాయిస్తుండటంతో నిత్యం ఏదో రగడ జరుగుతూనే ఉంది. ఈ అంశంపై ఇప్పటికే మెదక్ ఎమ్మెల్యేలు స్పీకర్ ను, సీఎంను కలిసి కూడా తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రఘునందన్‌రావు ఎంపీగా గెలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ప్రొటోకాల్ విషయంలోనే గత ప్రభుత్వంలోనే ఫైట్ చేసిన రఘునందన్‌రావు? అప్పటి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మొదటి నుంచే కార్నర్ చేయడం మొదలుపెట్టారు. ఎంపీగా ప్రొటోకాల్ పాటిస్తూ నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమానికి తనను పిలవాల్సిందేనంటూ ముందుగానే అధికారులకు తేల్చి చెప్పారట. మరోవైపు ఇంతకుముందు దుబ్బాక నియోజకవర్గంలో ప్రొటోకాల్ ఫైట్ చేసిన రఘునందన్‌రావు.. ఇప్పుడు ఏడు నియోజకవర్గాల అధికారులతో ఒకేసారి యుద్ధం చేయాల్సిరావడంతో గేర్ మార్చారని చెబుతున్నారు.

# చిగుళ్ళ సమస్యను తొలగించగలిగే సహజ సిద్ధమైన పరిష్కారాలు ఇవే !

చిగుళ్ళ పరిణామం తగ్గడం కూడా పీరియోడోంటిటిస్ (చిగుళ్ళ వ్యాధి లేదా గం-డిసీజ్) సమస్యకు సంకేతంగా ఉండగలదు : వాస్తవానికి అనేకమంది, చిగుళ్ళకు సంబంధించిన అవగాహన కలిగి ఉండని కారణంగా, వాటి పట్ల అశ్రద్ధతో ఉంటారు. క్రమంగా సమస్య జటిలం అయితే తప్ప గుర్తించని పరిస్థితి నెలకొంటుంది. దంతాల పొడవులో అసమానతలు అనేవి గమనించదగిన మొట్టమొదటి సూచనగా ఉంటుంది.(రూట్ ఎక్స్పోజర్ కారణంగా). ఒకవేళ మీరు ఈ సమస్యను ఎదుర్కొంటున్న ఎడల, ఈవ్యాసం మీకు ఎంతగానో సహాయం చేయగలదు. ఎందుకంటే ఈవ్యాసంలో చిగుళ్ళ సమస్యను పరిష్కరించగల సహజసిద్ధమైన ఔషధాలు మరియు చిట్కాల జాబితాను పొందుబరచబడినవి. ఇవి సులువుగా ఆచరించదగినవిగానూ మరియు అద్భుతమైన ప్రయోజనాలను అందించేవిగాను ఉంటాయి. గమనిక : మీరు తీవ్రమైన పరిస్థితులలో ఉన్న ఎడల గృహనివారణా చిట్కాల కన్నా, దంతవైద్యుని సంప్రదించడమే వందరెట్లు మేలు. ఈ గృహనివారణా చిట్కాలు, సమస్య ప్రారంభదశలో ఉన్నప్పుడు ఉపశమనానికి, మరియు తగ్గుదలకు సహకరించగలవు. పరిస్థితి తీవ్రతను బట్టి, వైద్యాన్ని అనుసరించాలని మనందరికీ తెలియనిది కాదు. చ1 విటమిన్-సి తీసుకోవడం పెంచండి: మీ చిగుళ్ళ ఆరోగ్యాన్ని కాపాడటానికి విటమిన్-సి ముఖ్యమైనదిగా చెప్పబడుతుంది. స్కర్వీ(విటమిన్-సి యొక్క లోపం) సమస్యను, నావికుల వ్యాధిగా పిలువడం జరుగుతుంది. ఎందుకంటే నావికులు తరచుగా, మరియు అధిక సమయాలలో సముద్రాలలో ఉంటారు. క్రమంగా వీరు విటమిన్-సి ని పొందడం తక్కువగా ఉంటుంది. కావున మీరు ఈ చిగుళ్ళ సమస్యలో చిక్కుకున్నట్లయితే, మొట్టమొదటగా ఆచరించాల్సిన అంశం, మీ ఆహారంలో విటమిన్-సి ని పెంచడం. క్రమంగా, నారింజ, నిమ్మకాయలు మరియు బ్రోకలీ వంటి సిట్రస్ పండ్లు మరియు కూరగాయలు తీసుకోవడం, లేదా విటమిన్-సి సప్లిమెంట్స్ తీసుకోవడం మంచిదిగా సూచించబడుతుంది. చ 2 గ్రీన్-టీ తీసుకోండి: జపనీయుల పరిశోధకుల బృందం, మౌఖిక ఆరోగ్యం పట్ల గ్రీన్-టీ చూపే ప్రభావాల మీద అధ్యయనం చేసినపుడు, కొన్నివారాల పాటు క్రమంతప్పకుండా రోజూవారీ జీవనవిధానంలో భాగంగా ఒక కప్పు గ్రీన్-టీ తీసుకోవడం మూలంగా, పీరియోడోంటిటిస్ సమస్యను కూకటివేళ్ళతో సహా తొలగించి, దంతాల ఆరోగ్యాన్ని మెరుగుపర్చగల సామర్థ్యం కలిగి ఉన్నదని తేల్చింది. చ 3 తరచుగా ఫ్లాసింగ్ చేయండి: సమయానుసారం, కనీసం వారంలో రెండుమార్లు దంతాలను ఫ్లాసింగ్ చేయడం, ఎంతో సురక్షితం. క్రమంగా అభివృద్ధి చెందుతున్న బాక్టీరియా ఫలకాన్ని తొలగించడంలో మాత్రమే కాకుండా, చిగుళ్ళ సమస్య తలెత్తకుండా కూడా సహాయం చేయగలదు. హానికరమైన నోటి బ్యాక్టీరియా ఫలకం, మరియు టార్టర్ హార్బర్స్, మీ చిగుళ్ళలో, ప్రతిచర్యలను కలిగించి గం-డిసీజ్ తలెత్తడానికి కారకాలుగా ఉంటాయి. తరచుగా ఫ్లాసింగ్ చేయడం ద్వారా(ముందు జాగ్రత్తగా) ఈ సమస్య తలెత్తకుండా చూసుకోవచ్చు. అంతేకాకుండా, ఇదివరకే సమస్య ఉన్న ఎడల ఉపశమనం కలిగించడంలో కూడా ఎంతగానో సహాయం చేస్తుంది. ఇంటర్నెట్లో ఫ్లాసింగ్ చేసే విధానాల గురించిన వీడియోలు అందుబాటులో ఉంటాయి. చ 4 ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండేలా ఆహార పదార్ధాలను తీసుకోండి: ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే, చేపలు, మాంసం, వాల్నట్, సోయాబీన్స్, మరియు గుడ్లను ఆహార ప్రణాళికలో భాగంగా తరచుగా తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇది మీ చిగుళ్ళను సంరక్షించడంలో సహాయం చేయగల లక్షణాలను కలిగి ఉంటాయి. అంతేకాకుండా, చిగుళ్ళ కుదింపును సైతం అడ్డుకుంటుంది. వాస్తవానికి, ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్లను 3 వారాలపాటు రోజువారీ ప్రణాళికలో భాగంగా కనీసం 300 ఎణ కలిగి ఉండటం ద్వారా, మీ చిగుళ్ళ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుందని ఒక అధ్యయనంలో నిరూపించబడింది కూడా. ఈ అద్భుత



ఉత్పత్తితో 10 రోజుల్లో మీ టమ్మీ ఫ్యాట్ మాయం! (100% నేచురల్) మాబాబు జీవితాన్ని క్యాన్సర్ మహమ్మారి పీడిస్తోంది.మీసాయంతో అతన్నికాపాడండి బట్టతలపై జుట్టు పెంపునకు ఇండియన్స్ ఈ కొత్త పద్ధతి వాడుతున్నారు చ 5 ఆయిల్ పుల్లింగ్ : ఆయిల్ పుల్లింగ్ అనేది చిగుళ్ళ సమస్యను తొలగించడానికి సూచించదగిన ఉత్తమ ఆయుర్వేద పరిష్కారంగా చెప్పవచ్చు. మరియు మీ దంతాలను ఫ్లాసింగ్ చేయడంలో సహాయపడడమే కాకుండా, దంత సంరక్షణకు మెరుగైన ఫలితాలను కలిగి ఉంటుంది. ఆయిల్ పుల్లింగ్ కోసం కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనెను ఉపయోగించడం జరుగుతుంది. ఈ నూనెలలో ఒకదాన్ని ఎంచుకుని, నోటిలోకి తీసుకుని 10 నుండి 20 నిముషాల వరకు పుక్కిలించి, ఆపై ఉమ్మివేయండి. కానీ, పొరపాటుగా కూడా మింగరాదని గుర్తుంచుకోండి. ప్రతిరోజూ క్రమపద్ధతిలో అనుసరించడం మూలంగా, మీరు మీ చిగుళ్ళ సమస్యను నెమ్మదిగా దూరం చేసుకోవచ్చు. మరియు మీ నోటిలో అభివృద్ధి చెందుతున్న కావిటీస్ సమస్యను, దుర్వాసనను పరిష్కరించవచ్చు. చ6 కొబ్బరి నూనె + హిమాలయన్ సీ-సాల్ట్ ఉపయోగించి రబ్ చేయండి : ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెను తీసుకుని, అందులో చిటికెడు పింక్ హిమాలయన్ సీ-సాల్ట్ జోడించండి. నూనెలో ఉప్పు కరిగిన తర్వాత, మీ చిగుళ్ళ మీద మసాజ్ చేయండి. కొన్ని నిమిషాలు అలాగే వదిలి, తాజా నీటితో శుభ్రం చేయండి. ఇది మీ చిగుళ్ళలోని ఎటువంటి వాపునైనా తగ్గిస్తుంది మరియు హానికరమైన బ్యాక్టీరియాను చంపేస్తుంది! చ 7 అలోవేరా(కలబంద) జెల్ ఉపయోగించండి : భారతదేశంలో జరిపిన ఒక అధ్యయనంలో మీ చిగుళ్ళమీద అలోవేరా జెల్ అప్లై చేయడం ద్వారా, వాటి ఆరోగ్యం (పీరియోడోంటల్ హెల్త్) పెరుగుతున్నట్లుగా గుర్తించడం జరిగింది. కావున క్రమంతప్పకుండా, ప్రతిరోజు 100 గ్రాముల కలబందగుజ్జుని వినియోగించడం ద్వారా, ఈ ప్రక్రియను వేగవంతం చేయవచ్చునని చెప్పబడింది. చ 8 ఆమ్లా వినియోగం : ఆమ్లా (ఉసిరి లేదా గూస్బెర్రీ), దక్షిణ ఆసియా ఉపఖండంలో లభించే పుల్లని పండ్ల జాతులలో ఉత్తమమైంది. ఇది ఎక్కువగా విటమిన్-సి తో నిండి ఉన్నకారణంగా, మీ శరీరంలోని బంధన కణజాలాల పెరుగుదలను ప్రేరేపించడంలో ఎంతో సహాయాన్ని అందివ్వగలదు. చ 9 సెప్టిలిన్ మాత్రలను తీసుకోండి : సెప్టిలిన్ అనేది ఆమ్లా, లికోరైస్, గుగ్గుళ్ళు, గుడుచీ మరియు ఇతర సమ్మేళనాలతో కూడిన ఒక ఆయుర్వేదిక్ మెడిసిన్. ఇది మీ రోగనిరోధకతను పెంచడంతో పాటు, చిగుళ్ళ ఆరోగ్యానికి కూడా ఉత్తమంగా సహాయపడగలదు. చ 10 లవంగాలను నమలండి : లవంగాలలో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక శక్తివంతమైన పెయిన్ కిల్లర్ వలె పనిచేస్తుంది. కావున, లవంగాలను నమలడం చిగుళ్ళ నొప్పి మూల కారణాన్ని తొలగించలేకపోయినా, నొప్పి నుండి ఉపశమనాన్ని అందివ్వడంలో సహాయం చేస్తుంది. మీ నోటిలో విడుదల చేయబడే లవంగాల నూనె, హానికరమైన బ్యాక్టీరియాను వదిలించడంలో మరియు మీ చిగుళ్ళ మంటను తగ్గించడంలో ఉత్తమంగా దోహదపడుతుంది. కావున, లవంగాలను తరచుగా నమలడం, లేదా చప్పరించడం మంచిదిగా సూచించబడుతుంది.

# హాంగోవర్ తగ్గించుకోవడానికి గల ఉత్తమ మార్గాలు

ఒక్కోసారి భీకరమైన తలనొప్పితో నిద్రలేవడం జరుగుతుంటుంది. అంతేకాకుండా నోటిలో భరించలేని దుర్వాసన కూడుకుని, నోటిలో ఏదో చచ్చిపడి ఉన్న అనుభూతికి లోనవడం జరుగుతుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే, దీనినే హాంగోవర్ అంటారు. అంతేకాకుండా, అనియంత్రిత ధోరణితో ప్రతి 10-15 నిమిషాల వ్యవధిలో మలమూత్రవిసర్జనగావించడం లేదా సెన్సేషన్ లోనవడం మరియు కడుపులో విషతుల్యాలు పేర్కొన్న అనుభూతికి గురవడం వంటి దుర్భర పరిస్తితులను తరచూ ఎదుర్కోవడం కూడా జరుగుతుంటుంది. మీరు కూడా ఈ పరిస్థితులకు గురవుతున్నారా? అయితే ఒకరకంగా ఈ పేజీలోకి అడుగుపెట్టడం మీ అదృష్టమనే చెప్పాలి. ఇటువంటి దుర్భర పరిస్థితులకు ప్రధాన కారణంగా ఉండే, హాంగోవర్ సమస్యను దూరంచేసేందుకు ఈవ్యాసం మీకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పగలం. ఈవ్యాసంలో హాంగోవర్ దూరంచేసే క్రమంలో ఆచరించదగిన గృహచిట్కాలు, లేదా సులువుగా కిరాణా దుకాణాలలో దొరికే సామాగ్రితోనే పాటించగల పద్దతులను పొందుపరచడం జరిగింది. ఒకవేళ మీరు తరచుగా హాంగోవర్ గురవుతున్నట్లైతే, మరోసారి సమస్యతో పోరాడేందుకు ఆయుధాలను సిద్దంచేసుకోండి మరి. చ 1 అధికంగా నీటిని తీసుకోండి : ఇదేముందిలే అని తేలికగా కొట్టేయకండి. హాంగోవర్ సమస్యకు ఉత్తమ నివారణగా ఈ చిట్కా ఉంటుంది. మద్యం మీ శరీరాన్ని బలహీనపరుస్తుంది, క్రమంగా శరీరంలోని జీవక్రియలు తగ్గడం విషపదార్ధాలు పేర్కొనిపోవడం, వంటి సమస్యలు అధికమవుతాయి. ఇటువంటి అనేక కారకాల పర్యావసానంగానే ఈ హాంగోవర్ సమస్య తలెత్తుతుంది. నీటిని అధికంగా తీసుకోవడం మూలంగా శరీరంలో పేరుకొన్న ఈ విషతుల్య పదార్ధాలను విసర్జించడంలో ఉత్తమంగా సహాయపడుతుంది. క్రమంగా మీ తలనొప్పి కొన్ని గంటలలోనే తగ్గుముఖం పట్టడం గమనించవచ్చు. చ 2 అరటి పండును తినండి : ఆల్కహాల్ కేవలం మీ శరీరాన్ని నిర్జలీకరణం చేయడమే కాకుండా మీ కాలేయంలో ఎలెక్ట్రోలైట్లను కూడా తగ్గిస్తుంది. వాస్తవానికి కాలేయానికి, వ్యర్థాలను వడపోసి విసర్జించడంలో ఎలక్ట్రోలైట్స్ సహాయం చేస్తాయి. కావున మద్యం కారణంగా కోల్పోయిన వీటిని, అరటి పండు ద్వారా అందించండి. కేవలం నీరు మాత్రమే కాకుండా, అరటి పండు తీసుకోవడానికి గల మరొక కారణం అందులోని పొటాషియం నిల్వలు కూడా. చ 3 కొబ్బరినీటిని తాగడం: ఇక్కడ మేము, దేవుడికి తరచుగా ఉపయోగించే గోధుమ వర్ణపు టెంకాయని సూచించడం లేదు. కొబ్బరి నీళ్ళు అంటే కొబ్బరి బోండాలను వినియోగించమని అర్థం. ఎందుకనగా ఈ తాజా కొబ్బరి నీళ్ళలో అధిక మొత్తాలలో ఎలక్ట్రోలైట్స్ మరియు మెగ్నీషియం నిల్వలు ఉంటాయి. ఇది హ్యాంగోవర్ నివారణలో, నీళ్ళు + అరటి పండుకు పరిపూర్ణ ప్రత్యామ్నాయంగా ఉంటుంది. చ 4 నిమ్మరసం తీసుకోవడం : నిమ్మరసం మీ కాలేయం నుండి విషాన్ని వేరుచేయడానికి సూచించదగిన ఉత్తమమైన పదార్ధంగా ఉంటుంది. కావున తరచుగా హాంగోవర్ సమస్యలకు గురవుతున్నవారు, తమ ఫ్రిడ్జిలో నిమ్మకాయలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవలసి ఉంటుంది. ఎప్పుడైనా అటువంటి కిల్లర్ హాంగోవర్ సమస్యకు గురైనప్పుడు, ఒక గ్లాసుడు నీళ్ళను తీసుకుని గోరు వెచ్చగా వేడిచేసి, అందులో సగం నిమ్మకాయను పిండి, చిటికెడు ఉప్పు, ఒక టీ స్పూన్ తేనెను కలిపి తీసుకోవడం ద్వారా, అది ఉత్తమ డిటాక్స్ వలె పనిచేస్తుందని చెప్పబడింది. మాబాబు జీవితాన్ని క్యాన్సర్ మహమ్మారి పీడిస్తోంది.మీసాయంతో అతన్నికాపాడండి 2 నెలల్లో 30కేజిలపైన బరువు తగ్గాలా? జస్ట్ ఈ సులభమైన పద్దతిని అనుసరించండి ఈ అద్భుత ఉత్పత్తితో 10 రోజుల్లో మీ టమ్మీ ఫ్యాట్ మాయం! (100% నేచురల్) చ 5 అల్లం టీ లేదా జింజర్ ఆలే తీసుకోండి : అల్లం, వికారం నుండి ఉపశమనం అందించగలిగే ఉత్తమ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. అంతేకాకుండా, వాంతి కలుగుతున్న అనుభూతిని, క్రమంగా తలనొప్పిని కూడా దూరం చేయగలదు. దీనికి మీరు చేయవలసినదల్లా, మీరు తీసుకునే టీ లలో కొంచెం తురిమిన అల్లాన్ని జోడించడమే. కొందరైతే ఏకంగా అల్లం రసాన్ని కలుపుకుని స్వీకరిస్తారు. ఒకవేళ మీకు టీ అలవాటు లేని ఎడల, నారింజ రసం లేదా లెమనాయిడ్లలో జోడించి జింజర్ ఆలె తయారుచేసుకుని స్వీకరించవచ్చు. చ 6 పాక్షిక ఘన ఆహారాన్ని రోజు మొత్తం స్వీకరించండి : మద్యం మీ కడుపు, మరియు కాలేయ విధులకు ఆటంకాన్ని కలిగిస్తుంది. తిరిగి జీవక్రియలను పూర్తిస్థాయిలో సంతరించుకునేలా ఆహార ప్రణాళికలో జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. క్రమంగా సూప్స్, గంజి, జావ, ఓట్స్ వంటి పదార్ధాలను తీసుకోవలసినదిగా సిఫార్సు చేస్తున్నాము. ఎందుకనగా, అధిక మద్యపానం స్వీకరించిన తర్వాత రోజు, మీ శరీరంలోని శక్తి మొత్తం కాలేయానికి మళ్ళించే ప్రయత్నం చేస్తుంది. క్రమంగా తిరిగి జీవక్రియలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటుంది. కానీ, అధికంగా లేదా ఘన ఆహారాన్ని తరచుగా తీసుకోవడం మూలంగా ఆహారాన్ని జీర్ణం చేయడానికి కూడా అధిక




శక్తి అవసరమవుతుంది. కావున వీలైనంత తక్కువగా, పైన చెప్పినట్లు పాక్షిక ఘన ఆహార పదార్ధాలను స్వీకరించేలా చర్యలు తీసుకోవలసి ఉంటుంది. చ7 టమోటా రసం లేదా సూప్ : నిమ్మకాయ వలెనే, టమోటా కూడా మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడంలో సహాయపడే డీటాక్స్ లక్షణాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, అధిక మోతాదులో విటమిన్ సి కలిగి ఉంటుంది. కావున టమోటా సూప్ లేదా జ్యూస్ తీసుకోవడం కూడా ఉత్తమ నివారణా చర్యలలో ఒకటిగా ఉండగలదని చెప్పబడింది.ప్రత్యామ్నాయంగా, దీనిలో నిమ్మరసం, పుదీనా ఆకులు, కొన్ని తాజా టమోటాలు మరియు కొద్దిగా ఉప్పుకలిపి, బ్లెండర్లో జ్యూస్ వలె చేయవచ్చు. ఈ పానీయాన్ని రోజులో అప్పుడప్పుడు తీసుకోవడం ద్వారా ఎంతో మేలు చేకూరుతుంది. అంతేకాకుండా, అనవసర సంభాషణలు, మీడియా మొదలైన వాటికి కొంత దూరంగా ఉండేలా ప్రయత్నించండి. చ 8 పండు మరియు కూరగాయలతో కూడిన స్మూతీ : మీ హ్యాంగోవర్ వదిలించుకోవడానికి సూచించదగిన మరొక గొప్ప మార్గంగా స్మూతీ ఉంటుంది. కూరగాయలు లేదా పండ్లలో ఒకదాన్ని ఎంచుకుని ముక్కలుగా కోసి బ్లెండ్ చేసి, తీసుకోండి. పండ్ల రసం కూడా సహాయం చేస్తుంది, అయినా బ్లెండ్ చేసి స్మూతీలా తీసుకోవడం మరికొంత ఎక్కువ ప్రయోజనాన్ని అందిస్తుంది. క్రమంగా మీరు మీ శరీరానికి ఎంతో అవసరమైన ఎలెక్ట్రోలైట్స్, ఫైబర్ మరియు నీటిని పూర్తిస్థాయిలో అందివ్వగలుగుతారు. చ 9 మీరు మద్యం స్వీకరించే ముందు, ఎక్కువ భోజనం చేయండి : నిజానికి హాంగోవర్ తగ్గించడానికి సూచించదగిన మార్గం ఇది కాదు, మేము కూడా అంగీకరిస్తున్నాము. కానీ, హ్యాంగోవర్ తీవ్రతను నివారించడానికి ఈ పరిహారం వెనుకగల సూత్రం బలమైనదిగా ఉంటుంది. మీరు ఒక పెద్ద భోజనం తీసుకున్న ఎడల, ముఖ్యంగా అధిక ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకున్న పక్షంలో, ఇది మీ జీర్ణ ప్రక్రియను నెమ్మదిస్తుంది.

# ఈ తొమ్మిది స్పష్టమైన సంకేతాలు అపెండిసైటిస్ సమస్యను సూచించగలవు, విస్మరించకండి.

అపెండిసైటిస్ ప్రతి సంవత్సరం లక్షలాది మందిని ప్రభావితం చేసే ఒక సాధారణ వ్యాధి. కొందరైతే ఇప్పటికీ ప్రాణాలు కోల్పోతున్నారు, సరైన సమయంలో చికిత్సలను పాటించకపోవడం కారణంగా. సగటున, ఈ అపెండిసైటిస్ ప్రతి వేయిమందిలో కనీసం 6 మందికి సంభవిస్తుందని కొన్ని అధ్యయనాలు తేల్చాయి కూడా. 11 మరియు 35 సంవత్సరాల వయస్సు మధ్యనున్న పిల్లలు మరియు యువకులు ఎక్కువగా ప్రభావితమయ్యే సమస్య ఇది. అపెండిసైటిస్ అనేది రోగి యొక్క జీవితాన్నిసైతం అయోమయంలోకి నెట్టగలిగే ఒక తీవ్రమైన పరిస్థితి. ఈ సమస్య తలెత్తినప్పుడు, మీరు ఎపిగాస్ట్రియమ్ భాగంలో తీవ్రమైన నొప్పిని అనుభవించడం జరుగుతుంది. క్రమంగా నొప్పి ఉద్దీపన చెంది, కడుపు నొప్పిగా రూపాంతరం చెందుతుంది. నిజానికి శరీరంలోని ప్రధాన రక్షణ కవచాలలో ఒకటిగా ఈ అపెండిసైటిస్ ఉంటుంది. తరచుగా వచ్చే జలుబులు, తీవ్రమైన ప్రేగు సంబంధిత అంటువ్యాధులు మరియు ఆహార రుగ్మతల అనుబంధ సమస్యలు, అపెండిక్స్ కుహరం లోపల తాపజనక ప్రక్రియను రేకెత్తిస్తాయి. సరైన సమయంలో చికిత్సను తీసుకోని ఎడలమ సమస్య తీవ్రమై, వాపు అధికమై అపెండిక్స్ విచ్ఛిన్నంగావించబడి ఉదర కుహరంలోకి ప్రవేశించి, ప్రాణాలకే హానిని తలపెట్టవచ్చు. ఇది పెరిటిటోనిటిస్, ప్రేగులలో వాపు, మరియు పెరిటోనియం సమస్యకు దారితీస్తుంది. కొన్ని సందర్భాల్లో, అపెండిక్స్ చీలిక రోగి మరణానికి దారితీస్తుంది. అపెండిసిటిస్ సంకేతాలను మరియు ప్రతికూల పరిణామాలను నివారించే క్రమంలో అవగాహన కల్పించడం దృష్ట్యా ఈ వ్యాసం మీకు సహాయం చేయగలదు. ఈ వ్యాధిని సూచించే 9 స్పష్టమైన లక్షణాలు చ 1. మీరు మీ కడుపు మధ్యభాగంలో బాధ పెరుగుతున్నట్లుగా అనుభూతి చెందుతారు. ఇది మొట్టమొదటి మరియు అతి ముఖ్యమైన లక్షణం. మీరు దిగువ కుడిభాగాన పొత్తికడుపులో మరియు వెన్ను దిగువ భాగంలో తిమ్మిరితో కూడిన పదునైన నొప్పిని ఎదుర్కొంటారు. చ 2. దగ్గుతున్నప్పుడు బాధ తీవ్రత పెరగడం అనుభవిస్తారు కదిలేటప్పుడు, శ్వాస తీసుకునేటప్పుడు, మరియు దగ్గుతున్నప్పుడు, మీకు నొప్పి పెరిగినట్లుగా భావించడం జరుగుతుంది. చ 3. వికారాన్ని అనుభవిస్తారు. శరీరం అపెండిక్స్ చీమును వదిలించుకోవడానికి ప్రయత్నిస్తుంది. తరచుగా వాంతులు, వికారం కూడా అపెండిసైటిస్ యొక్క తీవ్రమైన లక్షణాలుగా ఉంటాయి. చ 4. మలబద్ధక సమస్యలు తలెత్తవచ్చు. అపెండిక్స్ వాపు మలబద్ధకానికి దారితీయవచ్చు. చ 5. అజీర్ణం పెరుగుతుంది. మీ శరీరంలోని రోగనిరోధకత, మీ ప్రేగులలో తలెత్తిన చికాకు సంబంధిత కారణాలను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నప్పుడు అజీర్ణం అనుభూతికి లోనయ్యే అవకాశాలు ఉన్నాయి. చ 6. ఆకలి వేయదు. కడుపు నొప్పి, ఆకలిని కోల్పోవడం వంటివి కూడా అపెండిసైటిస్ సమస్య అనుమానాస్పద సంకేతాలుగా ఉంటాయి. హెయిర్ లాస్ గురించిబెంగపెట్టుకొన్నారా?మార్కెట్లోబెస్ట్ ప్రొడక్ట్ కొనండి సర్టిఫైడ్ అండ్ ఇన్స్పెక్టెడ్ వాహనాలు. 48గంటల్లో మీ వాహనం అమ్మండి 2 నెలల్లో 30కేజిలపైన బరువు తగ్గాలా? జస్ట్ ఈ సులభమైన పద్దతిని అనుసరించండి చ 7. జ్వరం కలుగుతుంది. చలి లేదా వణుకుతో కూడిన జ్వరం ఉంటుంది. మీ అపెండిక్స్ విచ్ఛిన్నం గావించబడితే, మీ శరీర ఉష్ణోగ్రత 38.2 సెంటీగ్రేడ్ (100.76 ఫారన్ హీట్) లేదా అంతకన్నా ఎక్కువగా పెరుగుతుంది. చ 8. గ్యాస్ ఆధారిత నొప్పి కలగడం. మీరు మలబద్ధకాన్ని మాత్రమే కాకుండా, గాస్ ఆధారిత నొప్పి వంటి సమస్యలను కూడా ఎదుర్కొనవచ్చు. చ 9. కడుపులో ఏదో తప్పు జరుగుతుంది అని ఖచ్చితంగా భావిస్తారు. అపెండిసైటిస్ సమస్యతో బాధపడుతున్న అనేక మంది వారి ఆరోగ్యం పరంగా జరిగే మార్పులను క్షుణ్ణంగా గమనించగలుగుతారు. మీ శరీరం మీకు ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తుంటుంది, విస్మరించకండి.

# రాగి పాత్రలు లేదా కాపర్ వాటర్ బాటిల్లోని నీళ్ళు తీసుకోవడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు క్రమబద్ధీకరించబడుతాయా ?

డయాబెటిస్ మెల్లిటస్, రక్తంలోని (రక్తంలోని అధిక గ్లూకోజ్ స్థాయిలు) అధిక చక్కెరల వలన కలిగే వ్యాధుల సమూహాన్ని సూచిస్తుంది. చిఊూ ప్రకారం, 18 సంవత్సరాలకు పైనున్న పెద్దవారిలో, ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ రోగుల ప్రాబల్యం 4.7% (1980 లెక్కల ప్రకారం) నుండి 8.5% (2014 లెక్కల ప్రకారం) వరకు పెరిగింది. ఈ నాలుగేళ్ళలో ప్రపంచవ్యాప్తంగా మారిన పరిస్థితుల ప్రకారం, దీని తీవ్రత మరింత పెరిగే అవకాశాలను చూపిస్తున్నాయి. 2030లో ప్రపంచవ్యాప్త మరణాలలో డయాబెటిస్ ఏడవ ప్రధాన కారణం అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఆలస్యంగా సమస్యను గుర్తుంచడం, అవగాహనా లేమి, కొన్ని రకాల అపోహలు వంటివి ప్రధానంగా ఈ డయాబెటిస్ మిల్లిటస్ తలెత్తడానికి కారణాలుగా ఉన్నాయి. వాస్తవానికి రక్తంలో చక్కెర నిల్వలు 100 ఎణ / టశ్రీ కింద ఉండాలి. మీ రక్తంలో చక్కెర స్థాయిలు మోతాదులను దాటి ఉన్న ఎడల, సంబంధిత వైద్యుని సంప్రదించి, క్రమంగా సరైన మందులను తీసుకోవలసి ఉంటుంది. కానీ డయాబెటీస్ సమస్యలను ఉత్తమంగా నిర్వహించేందుకు ఒక సమర్ధనీయమైన గృహ నివారణా



చిట్కా కూడా ఉంది, అదే రాగి పాత్రలలో నీటిని సేవించడం. ఒక రాగి పాత్రలో నిల్వ చేయబడిన నీటిని సేవించడం, భారతదేశంలో తరతరాలుగా పాటిస్తున్న పురాతన ఆచారం. వాస్తవానికి, దేశంలో అందరికీ తెలిసిన నీటి శుద్ధీకరణ యొక్క పురాతన రూపాలలో ఒకటిగా ఉంది. ఒక రాగి పాత్రలో నీటిని నిల్వ చేయడం ద్వారా, సహజ శుద్ధీకరణ ప్రక్రియను సృష్టిస్తుందని చెప్పబడింది. క్రమంగా నీటిలోని మలినాలు తొలగి స్వచ్ఛమైన నీటిని అందిస్తుందని చెప్పబడింది. రాగి నీరు తీసుకోవడం వలన అనేక రకాల ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇది నీటిలో ఉన్న సూక్ష్మజీవులను, శిలీంధ్రాలు, ఆల్గే మరియు బ్యాక్టీరియాలను సమూలంగా నాశనం చేయగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అంతే కాకుండా, ఒక రాగి పాత్రలో పూర్తిగా ఒక రాత్రి లేదా కనీసం నాలుగు గంటల పాటు నీటిని నిల్వచేయడం ద్వారా, రాగిలోని ప్రసిద్ద లక్షణాలు నీటిలో చేరి మరికొన్ని అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తుందని చెప్పబడింది. కాపర్ వాటర్ బాటిల్ లేదా రాగి పాత్రలలోని నీళ్ళు తీసుకోవడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు క్రమబద్ధీకరించబడుతాయా ? ఎంతవరకు నిజం ? వైద్యులు ఏమంటున్నారు ? రాగి, వ్యక్తి ఆరోగ్య శ్రేయస్సు కోసం రాగి, వ్యక్తి ఆరోగ్య శ్రేయస్సు కోసం సూచించబడిన మరియు ముఖ్యమైన ఖనిజము. దురదృష్టవశాత్తు, మన శరీరంలోని జీవక్రియలు, రాగిని స్వతహాగా తయారు చేయలేని కారణాన, ఆహారం ద్వారానే ఈ ఖనిజాన్ని శరీరానికి అందివ్వలసిన అవసరం ఉంటుంది. రాగి ఖనిజంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు రాగి ఖనిజంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గాయాలను నయం చేయడంలో, రోగనిరోధక పనితీరుని పెంచడంలో, ఎర్ర రక్త కణాలను మరియు చర్మ కణాల అభివృద్ధిని మెరుగుపరచడంలో ఎంతగానో ఉపకరిస్తాయి.

# బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..? ఎనిమిదో వేతన కమిషన్‌పై కీలక ప్రకటన..?




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రాథమిక వేతనాలు, అలవెన్సులు, పెన్షన్, ఇతర ప్రయోజనాలను సవరించడానికి ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికుల సమాఖ్య సెక్రటరీ జనరల్ భారత ప్రభుత్వ కేబినెట్ సెక్రటరీ ఎస్‌బీ యాదవ్‌కు ఇటీవల రాసిన లేఖలో 8వ వేతన సంఘం ఏర్పాటుతో పాటు పాత పెన్షన్ స్కీమ్‌ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఉద్యోగులు, పింఛనుదారులకు ఆపేసిన 18 నెలల డియర్‌నెస్ అలవెన్స్ అందజేయాలని కోరారు. కేంద్రంలో ఎన్‌డీఏ వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఈ నెల 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రకటనలపై వివిధ వర్గాల ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రాథమిక వేతనాలు, అలవెన్సులు, పెన్షన్, ఇతర ప్రయోజనాలను సవరించడానికి ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికుల సమాఖ్య సెక్రటరీ జనరల్ భారత ప్రభుత్వ కేబినెట్ సెక్రటరీ ఎస్‌బీ యాదవ్‌కు ఇటీవల రాసిన లేఖలో 8వ వేతన సంఘం ఏర్పాటుతో పాటు పాత పెన్షన్ స్కీమ్‌ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఉద్యోగులు, పింఛనుదారులకు ఆపేసిన 18 నెలల డియర్‌నెస్ అలవెన్స్ అందజేయాలని కోరారు. అయితే ఈ బడ్జెట్‌లో ఉద్యోగులను డిమాండ్లకు అనుగుణంగా కేంద్ర ఎనిమిదో వేతన సంఘ ఏర్పాటుపై కీలక ప్రకటన ఇచ్చే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎనిమిదో వేతన సంఘం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, అలవెన్సులు, ప్రయోజనాలను సమీక్షించడానికి, సిఫార్సు చేయడానికి ప్రతి పదేళ్లకు ఒకసారి సెంట్రల్ పే కమిషన్‌లు ఏర్పాటు చేస్తారు. ఈ సిఫార్సులు ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి వేతన పెంపుపై సూచనలిస్తుంది. ఏడో వేతన సంఘాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఫిబ్రవరి 28, 2014న ఏర్పాటు చేశారు.

# మరింత చౌకగా మొబైల్ ఫోన్స్.. నిర్మలమ్మ పద్దుపై ఆశలెన్నో..!



ఆర్థిక మంత్రి సీతారామన్ జులై 23న పార్లమెంటులో తన ఏడో బడ్జెట్‌ను ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం మూడో సారి ఏర్పడడంతో ఈ బడ్జెట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా వివిధ రంగాలు ప్రముఖులు బడ్జెట్‌లోని కీలక ప్రకటనల గురించి వేచి చూస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులు ఈ బడ్జెట్‌లోని ప్రకటనతో ఫోన్‌లను మరింత తక్కువ ధరకు అందిస్తారా? అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. భారతదేశంలో మొబైల్ ఫోన్ తయారీని పెంచే ప్రయత్నంలో ప్రభుత్వం గత సంవత్సరం కెమెరా లెన్స్‌ల వంటి కీలక భాగాలపై దిగుమతి పన్నులను తగ్గించింది. ఆర్థిక మంత్రి సీతారామన్ జులై 23న పార్లమెంటులో తన ఏడో బడ్జెట్‌ను ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం మూడో సారి ఏర్పడడంతో ఈ బడ్జెట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా వివిధ రంగాలు ప్రముఖులు బడ్జెట్‌లోని కీలక ప్రకటనల గురించి వేచి చూస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులు ఈ బడ్జెట్‌లోని ప్రకటనతో ఫోన్‌లను మరింత తక్కువ ధరకు అందిస్తారా? అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. భారతదేశంలో మొబైల్ ఫోన్ తయారీని పెంచే ప్రయత్నంలో ప్రభుత్వం గత సంవత్సరం కెమెరా లెన్స్‌ల వంటి కీలక భాగాలపై దిగుమతి పన్నులను తగ్గించింది . అదనంగా లిథియం-అయాన్ బ్యాటరీలపై తగ్గించిన పన్ను రేట్లను పొడగించింది. లిథియం అయాన్ బ్యాటరీలు అనేవి స్మార్ట్ ఫోన్, ఈవీ వాహనాలకు చాలా కీలకం. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో మొబైల్ రంగం ఎలాంటి తగ్గింపులను ఆశిస్తుందో? ఓసారి తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం తన రాబోయే బడ్జెట్‌లో దేశీయ తయారీని పెంచడానికి భారతదేశపు ప్రధాన కార్యక్రమం అయిన ప్రొడెక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్‌ఐ) పథకాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తుంది. ముఖ్యంగా స్థానికంగా ఫోన్లను ఉత్పత్తి చేయడానికి కంపెనీలను ప్రోత్సహించడానికి రూపొందించిన పీఎల్‌ఐ పథకం దేశీయ ఉత్పత్తులపై ప్రత్యేక రాయితీలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా భారత తయారీ వస్తువుల పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు పెద్ద ఎత్తున తయారీని ప్రోత్సహించడం, ఆశాజనక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం ఈ పథకం లక్ష్యం. ఈ కార్యక్రమం భారతదేశం ప్రపంచ అగ్రగామిగా అవతరించే అవకాశం ఉన్న పరిశ్రమలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఉపాధి కల్పనతో ఎగుమతుల్లో ఈ చర్యలు కీలకంగా మారనున్నాయి. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి 14 కీలక రంగాలకు పీఎల్‌ఐ స్కీమ్‌లను రూపొందించిన ప్రభుత్వం ఇప్పుడు మరికొన్ని రంగాలకు ఈ ప్రోగ్రామ్‌ను విస్తరించాలని ఆలోచిస్తోందని నిపుణులు వివరిస్తున్నారు. అదనంగా తయారీదారులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ తాజా అవకాశాలను అందించడంతో పాటు ప్రయోజనాలను విస్తృత శ్రేణి కంపెనీలకు విస్తరిస్తుందని పేర్కొంటున్నారు.

# ప్రపంచాన్నే ప్రభావితం చేసిన మైక్రోసాఫ్ట్.. ఎఫెక్ట్ మామూలుగా లేదుగా..!




మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో లోపం కారణంగా ప్రపంచం మొత్తం పెద్ద సాంకేతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఢిల్లీ, ముంబై సహా విదేశాల్లో విమాన సర్వీసులు కూడా దెబ్బతిన్నాయి. ఈ సమస్య మొదట అమెరికాకు చెందిన ఫ్రాంటియర్ ఎయిర్‌లైన్స్‌లో సంభవించింది. క్రమంగా ఇది ప్రపంచమంతటా వ్యాపించింది. తాజా సమాచారం ప్రకారం.. మైక్రోసాఫ్ట్-అనుబంధ సైబర్ సెక్యూరిటీ సంస్థ క్లౌడ్ స్ట్రైక్ తన తప్పును అంగీకరించింది. మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలో లోపం కారణంగా ప్రపంచం మొత్తం పెద్ద సాంకేతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఢిల్లీ, ముంబై సహా విదేశాల్లో విమాన సర్వీసులు కూడా దెబ్బతిన్నాయి. ఈ సమస్య మొదట అమెరికాకు చెందిన ఫ్రాంటియర్ ఎయిర్‌లైన్స్‌లో సంభవించింది. క్రమంగా ఇది ప్రపంచమంతటా వ్యాపించింది. తాజా సమాచారం ప్రకారం.. మైక్రోసాఫ్ట్-అనుబంధ సైబర్ సెక్యూరిటీ సంస్థ క్లౌడ్ స్ట్రైక్ తన తప్పును అంగీకరించింది. ఇది క్లౌడ్ స్ట్రైక్ యాంటీ-వైరస్‌ను అప్‌డేట్ చేయాల్సి వచ్చిందని, ఇది కంపెనీ సమయానికి చేయలేకపోయింది. దీని కారణంగా ప్రపంచం ఈ సమస్యను ఎదుర్కొంటోంది.

మైక్రోసాఫ్ట్ తన మొదటి ప్రకటనను విడుదల

మైక్రోసాఫ్ట్ ఈ మొత్తం సంక్షోభానికి సంబంధించి తన మొదటి ప్రకటనను విడుదల చేసింది. దీనిలో "మా నిపుణులు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. త్వరలో మరిన్ని అప్‌డేట్‌లను అంఇస్తాము అని తెలిపింది. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ కూడా సర్వర్ పనిచేయకపోవడంతో ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ ఐటీ సంక్షోభం కారణంగా విమాన సర్వీసులు దెబ్బతిన్నాయని, ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యాలను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఎయిర్‌పోర్టు యంత్రాంగం తెలిపింది.

ఏ సేవలు, ఏయే దేశాలు ప్రభావితం!

అనేక దేశాల్లో ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా అందించబడే విమానయాన సంస్థలు, ఆసుపత్రులు, స్టాక్ ఎక్స్ఛేంజీలు, రైలు సేవలు, ప్రసార సేవలు మొదలైన అనేక రకాల అత్యవసర సేవలు ప్రభావితమయ్యాయి. సిడ్నీ, నెదర్లాండ్స్, దుబాయ్, బెర్లిన్ సహా పలు చోట్ల విమాన సర్వీసులు దెబ్బతిన్నాయి. వందలాది మంది ప్రయాణికులు అన్ని పెద్ద నగరాల్లోని విమానాశ్రయాలలో ఉన్నారు. అలాగే వారు విమానం గురించి ఎటువంటి సమాచారం పొందలేకపోయారు. ఈ ఐటీ సంక్షోభం కారణంగా టికెట్ బుకింగ్, చెకింగ్ జరగడం లేదు. బ్రిటన్‌లో స్కై న్యూస్ లైవ్ టెలికాస్ట్ ఆగిపోయింది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇజ్రాయెల్ కూడా ప్రభావితమయ్యాయి. మైక్రోసాఫ్ట్ సర్వర్‌లలోని లోపం ప్రభావం బ్రిటిష్ రైల్వేలు, యూకే రైలు సేవలపై కూడా కనిపించింది. భారతదేశం గురించి మాట్లాడితే.. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌తో సహా అనేక నగరాల్లో విమాన ట్రాఫిక్ ప్రభావితమైంది. అయితే ఇప్పుడు ఢిల్లీ, హైదరాబాద్ విమానాశ్రయాలలో ప్రయాణీకులకు మాన్యువల్ టిక్కెట్లు జారీ చేస్తున్నారు. సింగపూర్ విమానాశ్రయంలో మాన్యువల్ చెక్-ఇన్, బుకింగ్ కూడా ప్రారంభమైంది.

# ప్రముఖ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజర్ వజీర్ ఎక్స్‌ను హ్యాక్ చేసిన కేటుగాళ్లు.. మిలియన్ డాలర్లు దోచేశారు



భారతీయ అతిపెద్ద క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజర్ అతిపెద్ద భద్రతా ఉల్లంఘనకు గురైంది. ఫలితంగా ఏకంగా 230 మిలియన్ డాలర్లను నష్టపోయింది. జులై 18న వాజిర్ ఎక్స్ దాని మల్టీసిగ్ వాలెట్‌లలో ఒకదాని నుంచి భద్రతా ఉల్లంఘన జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. మిగిలిన ఆస్తుల భద్రతను నిర్ధారించడానికి అన్ని ఉపసంహరణలను తాత్కాలికంగా నిలిపివేసింది. భారతీయ అతిపెద్ద క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజర్ అతిపెద్ద భద్రతా ఉల్లంఘనకు గురైంది. ఫలితంగా ఏకంగా 230 మిలియన్ డాలర్లను నష్టపోయింది. జులై 18న వాజిర్ ఎక్స్ దాని మల్టీసిగ్ వాలెట్‌లలో ఒకదాని నుంచి భద్రతా ఉల్లంఘన జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. మిగిలిన ఆస్తుల భద్రతను నిర్ధారించడానికి అన్ని ఉపసంహరణలను తాత్కాలికంగా నిలిపివేసింది. 'ఇండియా కా బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్' పేరిట ఉన్న వజీర్ ఎక్స్ వాలెట్‌లో ఈ సంఘటన జరిగింది. 'ప్రిలిమినరీ రిపోర్ట్' ప్రకారం.. నష్టం వాటిల్లిన వాలెట్ ఫిబ్రవరి 2023 నుంచి లిమినల్ రూపొందించిన డిజిటల్ అసెట్ కస్టడీ, వాలెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగిస్తోంది. ఈ వాలెట్‌కు ఆరుగురు వ్యక్తుల సంతకాలు నుంచి, ఐదు వజీర్‌ఎక్స్ నుంచి ఒకరు ఆమోదాలు అవసరం. దీనికి లావాదేవీలు జరపడానిక కనీసం ముగ్గురు సంతకందారులు, లిమినల్ సంతకందార ఆమోదం తెలపవల్సి ఉంటుంది. ఇలా ఆమోదించబడిన ఖాతాలకు మాత్రమే లావాదేవీలను అనుమతించే సెక్యూరిటీ సిస్టం ఉంది. అయితే హ్యాకర్లు లిమినల్ ఇంటర్‌ఫేస్‌లో ఉన్నవాటికి, లావాదేవీలో వాస్తవంగా జరుగుతున్న వాటికి మధ్య ఉన్న అంతరాన్ని ఉపయోగించుకుని, ఇంత పెద్ద మొత్తంలో దోచుకున్నారు. ఇలా వారు సెక్యూరిటీ సిస్టంను తమ ఆధీనంలోకి తెచ్చుకుని వాలెట్‌పై నియంత్రణ సాధించి, లావాదేవీని జరిపారు. దీనిపై స్పందిస్తూ.. 'మా మల్టీసిగ్ వాలెట్‌లలో ఒకటి భద్రతా ఉల్లంఘనకు గురైంది. మా టీం ఇందుకు గల కారణాలను అన్వేషిస్తుంది. మీ ఆస్తుల భద్రతను నిర్ధారించడానికి, క్రిప్టో ఉపసంహరణలు తాత్కాలికంగా నిలిపివేశాం. బలమైన భద్రతా వ్యవస్థలను కలిగి ఉన్నప్పటికీ, హ్యాకర్లు దీనిని తమ కంట్రోల్‌కి తెచ్చుకున్నారు. ఎక్స్ఛేంజీలు ప్రస్తుతం ఇతర డిపాజిట్లను బ్లాక్ చేసేందకు ప్రయత్నిస్తున్నాయి. హ్యాకర్లు కాజేసిన మొత్తం సొమ్మును తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్నమని' తెలిపింది. అయితే లిమినల్ మాత్రం హ్యాకర్లు తమ సెక్యూరిటీ సిస్టంను హ్యాక్ చేసినట్లు అంగీకరించలేదు. తమ సిస్టంను ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది. రాజీపడిన వాలెట్ తమ సిస్టమ్ వెలుపల సృష్టించబడిందని, తమ ప్లాట్‌ఫారమ్‌లోని అన్ని వాలెట్‌లు సురక్షితంగా ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపింది. కాగా ప్రధానంగా ఇండియన్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకున్న రిజిస్టర్డ్ ఎక్స్ఛేంజీలలో ఒకటి. ఇది ఇండియన్ పౌరులకు క్రిప్టో ఎక్స్ఛేంజ్ సేవలను అందిస్తుంది. తాజాగా చోటు చేసుకున్న హై-ప్రొఫైల్ హ్యాక్ క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్‌లో తీవ్ర నష్టాన్ని కలిగించింది. క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్‌కు మరింత పటిష్టమైన భద్రత అవసరం ఎంతైనా ఉందనే విషయం తేటతెల్లమైంది. కాగా భారత ప్రభుత్వం క్రిప్టోకరెన్సీ పరిశ్రమను పరిశీలిస్తున్న సమయంలో, కఠినమైన నిబంధనలను పరిశీలిస్తున్న సమయంలో ఈ హ్యాకింగ్ జరగడం గమనార్హం.

# మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల్లో అంతరాయం




వాషింగ్టన్: మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్, మీడియా వంటి పలు రంగాలపై ప్రభావం చూపింది. అమెరికాలోని సెంట్రల్ క్లౌడ్ సేవలకు సంబంధించి సమస్యలు తలెత్తినట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అజూర్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లో కాన్ఫిగరేషన్ మార్పు వల్ల మైక్రోసాఫ్ట్ 365 సేవలకు విస్తృతంగా అంతరాయం కలిగినట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించింది. కాగా, మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవలు వినియోగించుకునే పలు సంస్థలు, రంగాలపై ప్రభావం పడింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా విమాన సేవలకు విఘాతం ఏర్పడింది. ఢిల్లీ, ముంబై విమానాశ్రయాలలో కొన్ని ఆన్‌లైన్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో లేనట్లు అకాసా ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. తాము కూడా సాంకేతిక సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్‌జెట్ తెలిపాయి. మరోవైపు మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం వల్ల ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులతోపాటు, బ్యాంకింగ్, మీడియా వంటి పలు రంగాలపై ప్రభావం చూపింది.

# ఐటీ ఉద్యోగులకు నిరాశే.. ఈ ఏడాదీ జీతాల పెరుగుదల అంతంతే




బెంగళూరు, జూలై 19 : సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం (2023-24) నిరాశనే మిగిల్చింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాలు సిబ్బంది జీతాలను రెండంకెల స్థాయి వృద్ధిలో పెంచిన ప్రధాన ఐటీ రంగ సంస్థలు.. గత ఆర్థిక సంవత్సరం మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం చేశాయి మరి. దేశంలోని టాప్-5 ఐటీ కంపెనీల్లో మూడింట్లో వ్యయ నియంత్రణ చర్యలు స్పష్టంగా కనిపిస్తుండటం గమనార్హం. ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయా సంస్థలకు ఖర్చుల కట్టడి తప్పట్లేదు. ఇందులోభాగంగానే ఉద్యోగులకు వార్షిక వేతనాల పెంపులో కోత పెడుతున్నాయి. దీంతో మెజారిటీ ఐటీ ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి ఆఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 5 శాతం నుంచి 9 శాతం మేరకే సాలరీల్లో ఇంక్రిమెంట్లు దక్కాయి. దేశీయ ఐటీ రంగ సంస్థల్లో రెండో అతిపెద్ద సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో గత ఆర్థిక సంవత్సరం ఉద్యోగుల జీతాలు సగటున 9 శాతమే పెరిగాయి. ఐటీ రంగ దిగ్గజం టీసీఎస్‌లోనైతే 7-9 శాతమే. విప్రో విషయానికొస్తే.. 2023-24లో 9.4 శాతంగా ఉంటే.. టెక్ మహీంద్రాలో 5.6 శాతమే. కాగా, కరోనా ప్రభావం ఉన్నప్పటికీ 2021-22లో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీలు తమ ఉద్యోగుల జీతాలకు రెండంకెల స్థాయిలో పెంపు శాతాన్నిచ్చాయి. టెక్ మహీంద్రా 5.2 శాతం, హెచ్‌సీఎల్ 6.8 శాతంతోనే సరిపెట్టాయి. భారీ సంఖ్యలో ఉద్యోగులు, పెరుగుతున్న వ్యాపార ఖర్చులు.. భారతీయ ఐటీ రంగాన్ని దెబ్బతీస్తున్నట్టు రిక్రూట్‌మెంట్ కన్సల్టెన్సీ మిషెల్ పేజ్ ప్రతినిధి ప్రన్షు ఉపాధ్యాయ్ అన్నారు. సంస్థాగత ఆదాయం-లాభాలు తగ్గడంతో దానికి తగ్గట్టుగానే పొదుపు మంత్రం జపిస్తున్నాయన్నారు. ఇక ప్రవేశ స్థాయిలో ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల లభ్యత లేకపోవడం కూడా సమస్యగా మారిందని చెప్పారు. కాగా, సంక్లిష్టమైన సాంకేతిక నైపుణ్యాలను కలిగిన ఉద్యోగులకు 12 నుంచి 15 శాతం సగటున సాలరీలు పెరుగుతున్నట్టు రాండ్‌స్టడ్ డిజిటల్ ఇండియా ఎండీ మిలింద్ షా తెలిపారు. ఆయా సంస్థలు డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తుండటంతో ప్రతిభావంతులకు సహజంగానే పెద్దపీట దక్కుతున్నదని తెలియజేశారు. వారి అవసరాలు బాగా ఉండటంతోనే జీతాలు అంతలా పెరుగుతున్నాయని గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ఏఐ, ఎంఎల్, సైబర్‌సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ విభాగాల్లో నిపుణులకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. దేశ, విదేశాల్లో నెలకొన్న ఆర్థిక మందగమనం ఛాయలు.. భారతీయ ఐటీ కంపెనీలకు మున్ముందు మరిన్ని ఇబ్బందులను సృష్టించగలవన్న అభిప్రాయాలు ఇప్పుడు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లో ఆర్థిక సంక్షోభపు పరిస్థితులు.. దేశీయ ఐటీ కంపెనీల ఆదాయానికి ఇప్పటికే గండి కొడుతున్నాయని వారు గుర్తుచేస్తున్నారు. అందుకే భారీగా ఉద్యోగ కోతలు, అంతంతమాత్రంగా జీతాల పెంపులని ఐటీ రంగ నిపుణులు ప్రస్తుత సరళిని విశ్లేషిస్తున్నారు. అగ్ర దేశాల రక్షణాత్మక ధోరణులు, వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు కూడా ఆర్థిక వ్యవస్థల్ని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులు మారకపోతే ఐటీయేగాక అన్ని రంగాల మనుగడకు ముప్పేనని హెచ్చరిస్తుండటం గమనార్హం.

# ఎన్‌హెచ్‌ఏఐ కీలక నిర్ణయం.. వారి నుంచి ఇక డబుల్ టోల్ వసూలు..!



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కఠిన నిర్ణయం తీసుకున్నది. పలువురు వాహనదారులు ఉద్దేశపూర్వకంగా కొంతమంది వాహనదారులు ఫాస్టాగ్‌లను వాహనం విండ్‌షీల్డ్‌పై ఏర్పాటు చేయకపోవడంతో టోల్‌గేట్ల వద్ద చెల్లింపుల విషయంలో ఇబ్బందులతో పాటు అంతరాయం కలుగుతున్నది. ఈ క్రమంలో కొత్తగా గురువారం సంపూర్ణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇకపై విండ్‌స్క్రీన్‌పై ఫాస్టాగ్ స్టికర్ ఏర్పాటు చేయకుండా టోల్‌లైన్‌లోకి ప్రవేశించే వాహనదారుల నుంచి డబుల్ టోల్ వసూలు చేయాలని నిర్ణయించింది. విండ్‌స్క్రీన్‌పై ఉద్దేశపూర్వకంగా ఫాస్ట్‌ట్యాగ్‌ను ఇన్‌స్టాల్ చేయకపోవడంతో టోల్ ప్లాజాల వద్ద అనవసరమైన జాప్యాలు జరుగుతున్నాయని, దాంతో ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. ఈ మేరకు రెట్టింపు ఛార్జీలు వసూలు చేయాలంటూ అన్ని యూజర్ ఫీజు కలెక్షన్ ఏజెన్సీలు, రాయితీదారులకు వివరణాత్మకంగా స్టాండర్డ్ ఆపరేటింగ్ పొద్యూసర్ (%యూ%)ని జారీ చేసింది. దీంతో ఫాస్టాగ్‌లను అమర్చని వాహనదారులు రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి రానున్నది. విండ్‌షీల్డ్‌పై ఫాస్టాగ్ లేకుండా టోల్‌లేన్‌లోకి ప్రవేశిస్తే విధించే ఛార్జీలపై ఫీజులతో కూడిన బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించింది. ఫాస్టాగ్‌లు లేని వాహనాల వెహికల్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను సీసీటీవీ ఫుటేజీని సైతం రికార్డు చేయాలని సూచించింది. తద్వారా వాహనాలకు సంబంధించిన రికార్డులను నిర్వహించవచ్చని పేర్కొంది. స్టాండర్డ్ ప్రొసీజర్ ప్రకారం.. ఫాస్టాగ్‌లను ఏర్పాటు చేసుకోకపోతే లావాదేవీల నిర్వహణకు అర్హత ఉండదని .. అలాంటి వారు రెట్టింపు టోల్ రుసుమును చెల్లించాల్సి ఉంటుందని, వారిని బ్లాక్‌లిస్ట్ చేర్చవచ్చని తెలిపింది. వివిధ పాయింట్ల నుంచి జారీ చేసే సమయంలో వాహనం విండ్‌స్క్రీన్‌పై ఫాస్టాగ్ ఇన్‌స్టాల్ చేసినట్లుగా నిర్ధారించుకోవాలని ఆయా బ్యాంకులను సైతం ఆదేశించినట్లు పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉన్న వెయ్యి టోల్ ప్లాజాల వద్ద సుమారు 45వేల కి.మీ జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో వాహనదారుల నుంచి టోల్ వసూలు చేస్తున్నారు. 8కోట్ల మంది నుంచి టోల్ వసూలవుతుంది. ఫాస్టాగ్ దేశంలో ఎలక్ట్రానిక్ టోల్ వసూలు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది.





# అవుట్ డేటెడ్ డైరెక్టర్స్ మళ్లీ ఫామ్ లోకి వచ్చేనా?



కొత్త నీరు వచ్చినపుడు పాత నీరు కొట్టుకుపోతుందనే నానుడి మనం వింటుంటాం. చిత్ర పరిశ్రమకు ఇది సరిగ్గా సరిపోతుంది. నవతరం ఆలోచనలతో, వైవిధ్యమైన కథలతో కొత్త డైరెక్టర్స్ వస్తున్నప్పుడు.. ఏ ఇండస్ట్రీలోనైనా సీనియర్ దర్శకుల కెరీర్ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఎంత పెద్ద డైరెక్టర్ అయినా మారుతున్న కాలంతో పాటుగా తమని తాము అప్డేట్ చేసుకుంటేనే పరిశ్రమలో రాణించగలుగుతారు. లేదంటే అవుట్ డేటెడ్ అనే ముద్ర వేసేసి పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే, టాలీవుడ్ లో చాలాకాలంగా సరైన సక్సెస్ లేని పలువురు సీనియర్ దర్శకులు ఇప్పుడు మళ్లీ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గుణశేఖర్, కృష్ణవంశీ, తేజ, వై.వి.ఎస్.చౌదరి, కె. విజయ్ భాస్కర్... వీళ్లంతా ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్. అప్పట్లో అగ్ర హీరోలతో సినిమాలు తీసి, ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్నారు. కానీ ఈతరం దర్శకులు వచ్చిన తర్వాత మెల్లమెల్లగా వీళ్ళ హవా తగ్గిపోతూ వచ్చింది. చేసిన సినిమాలు కూడా ఫ్లాప్ అవడంతో, ఇండస్ట్రీలో పెద్దగా కనిపించడం లేదు. అయితే ఇప్పుడు ఈ దర్శకులందరూ తమని తాము నిరూపించుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. స్టార్ హీరోలతో సినిమా చేసే పరిస్థితులు లేకపోవడమో.. కొత్త తరంతో ఓ కొత్త కథ చెప్పాలనే ప్రయత్నమో తెలియదు కానీ.. అందరూ యంగ్ హీరోలతోనే సినిమాలు చేస్తున్నారు. 'సలార్'ని 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'తో పోల్చిన కల్కి దర్శకుడు టాలీవుడ్ లో భారీ సెట్స్ ట్రెండ్ ను స్టార్ట్ చేసిన దర్శకుడు గుణశేఖర్.. ఓవైపు కమర్షియల్ చిత్రాలు, మరోవైపు పౌరాణిక చారిత్రక సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ మధ్య కాలంలో పెద్దగా సక్సెస్ సాధించలేకపోతున్నారు. చివరగా అయన్నుంచి వచ్చిన 'శాకుంతలం' సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో కొన్ని నెలల గ్యాప్ తీసుకొని 'యుఫోరియా' అనే యూత్ ఫుల్ డ్రామాని తెరకెక్కించడానికి రెడీ అయ్యారు. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ సరైన హిట్టు కొట్టి పుష్కర కాలం దాటిపోయింది. గతంలో అగ్ర హీరోలతో ఎన్నో అద్భుతమైన చిత్రాలను తీసిన ఆయన, బ్యాక్ టూ బ్యాక్ పరాజయాలు చవి చూస్తున్నారు. గతేడాది థియేటర్లలోకి వచ్చిన 'రంగ మార్తాండ' సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకున్నపటికీ, బాక్సాఫీసు దగ్గర ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయింది. ఆయన ఇప్పుడు మూడు జంటల నేపథ్యంలో ఓ సినిమా తీసే ప్రయత్నాల్లో ఉన్నాని టాక్. 'ఖడ్గం' తరహాలో ఓ మూవీ చేస్తానని దర్శకుడు తాజాగా వెల్లడించారు. డైరెక్టర్ వై.వి.ఎస్.చౌదరి 'దేవదాసు' సినిమా తర్వాత మళ్ళీ సక్సెస్ రుచి చూడలేదు. చివరగా 2015లో ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రేయ్' మూవీ డిజాస్టర్ గా మారింది. దీంతో తన కెరీర్ లోనే లాంగ్ గ్యాప్ తీసుకున్నారు. దాదాపు తొమ్మిదేళ్ళ తర్వాత మెగా ఫోన్ పట్టుకోడానికి సిద్ధమయ్యారు. ఆయన డైరెక్షన్ లో నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ తనయుడు ఎన్టీఆర్ ని హీరోగా లాంఛ్ చేయనున్నట్లు ఇటీవలే ప్రకటించారు. మరో క్రియేటివ్ దర్శకుడు తేజ కెరీర్ ప్రారంభం నుంచీ తన పంథాలోనే సినిమాలు చేసుకుంటూ వస్తున్నారు. ఎంతోమంది నటీనటులు, టెక్నీషియన్స్ ను ఇండస్ట్రీకి పరిచయం చేశారు. చివరగా దగ్గుబాటి వారసుడిని హీరోగా పరిచయం చేసిన 'అహింస' సినిమా ఫ్లాప్ అయింది. రానా దగ్గుబాటితో 'రాక్షస రాజా' అనే సినిమాని ప్రకటించినా, అది ఇంకా సెట్స్ మీదకు వెళ్ళలేదు. అంతకముందు అనౌన్స్ చేసిన 'చిత్రం 2.0' చిత్రం పట్టాలెక్కలేదు. ఇప్పుడు తన కుమారుడు అమితోవ్ తేజని హీరోగా లాంచ్ చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కల్కి 2898ఏడీ.. అక్కడ మరో రికార్డ్ బ్లాస్ట్ ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రాలతో టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కె. విజయ భాస్కర్. ఒకప్పుడు త్రివిక్రమ్ కథలతో ఎన్నో విజయవంతమైన సినిమాలు రూపొందించారు. ఆయన మెగా ఫోన్ పట్టిన తర్వాత విజయ్ భాస్కర్ నుంచి సక్సెస్ ఫుల్ మూవీస్ రావడం లేదు. లాస్ట్ ఇయర్ తన కుమారుడు శ్రీ కమల్ ను హీరోగా పరిచయం చేస్తూ 'జిలేబీ' అనే చిత్రాన్ని తెరకెక్కించినా లాభం లేకుండా పోయింది. ప్రస్తుతం తన హోమ్ బ్యానర్ లో తనయుడితో 'ఉషా పరిణయం' అనే సినిమా చేస్తున్నారు. ఇలా చాలామంది సీనియర్ దర్శకులు ఒకప్పటిలా మ్యాజిక్ రిపీట్ చెయ్యాలని ప్రయత్నాలు చేస్తున్నారు. నిజానికి వారానికో యంగ్ డైరెక్టర్ పరిచయమయ్యే ఈ రోజుల్లో.. సీనియర్లు మనుగడ సాధించడం అంత సులభమైన విషయమేమీ కాదు. ఎప్పటికప్పుడు తమని తాము అప్డేట్ చేసుకుంటేనే ఈతరం దర్శకులతో పోటీ పడగలరు. ఇటీవల 'భారతీయుడు 2' సినిమాతో వస్తే.. అవుట్ డేటెడ్ కంటెంట్ అంటూ శంకర్ లాంటి దర్శకుడినే ఆడియన్స్ రిజెక్ట్ చేశారు. మరి ఇప్పుడు కొత్తతరంతో సినిమాలు తెరకెక్కిస్తున్న టాలీవుడ్ సీనియర్ దర్శకుల పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

# భయపెట్టడానికి వచ్చేసిన.. బోల్డ్ బ్యూటీ, ప్రొఫెసర్! థియేటర్లలోకి అదిరిపోయే హర్రర్ థ్రిల్లర్



హర్రర్ చిత్రాలను, హాలీవుడ్ సినిమాలను ఇష్టపడే వారి కోసం ఈ వారం ఓ భారీ సస్పెన్స్ , హర్రర్ థ్రిల్లర్ చిత్రం థియేటర్లలోకి వచ్చింది. హాలీవుడ్ బోల్డ్ స్టార్ సిడ్నీ స్వీనీ, మనీ హిస్ట్ ఫేమ్ ప్రొఫెసర్ అల్వారో మోర్టే నటించిన చిత్రం ఇమ్మక్యూలేట్ తాజాగా భారతీయ థియేటర్లలో విడుదలైంది. హర్రర్ చిత్రాలను, హాలీవుడ్ సినిమాలను ఇష్టపడే వారి కోసం ఈ వారం ఓ భారీ సస్పెన్స్ , హర్రర్ థ్రిల్లర్ చిత్రం థియేటర్లలోకి వచ్చింది. సిడ్నీ స్వీనీ, అల్వారో మోర్టే ప్రధాన పాత్రల్లో వచ్చిన ఆ చిత్రం ఇమ్మక్యూలేట్. మార్చ్ 22నే అమెరికాలో విడుదలైన ఈ చిత్రం ఇప్పుడు మన దేశంలో రిలీజైంది. 9 మిలియన్లతో తెరకెక్కిన ఈ సనిమా 277 మిలియన్లకు పైగా వసూళ్లను రాబట్టి సూపర్ హిట్‌గా నిలిచింది. గంట 28 నిమిషాల నిడివితో ఉన్న ఈ హర్రర్ చిత్రంలో ప్రధాన ఆకర్శణ కథానాయిక సిడ్నీ స్వీనీ కాగా , ఫేమస్ మనీహిస్ట్ సిరీస్‌ప్రొఫెసర్ అల్వారో మోర్టే, బెనెడెట్టా పోర్కరోలి, డోరా రొమానో, జార్జియో కొలంజెలి సిమోనా టబాస్కో వంటి నటులు ప్రధాన పాత్రల్లో నటించారు. మైఖెల్ మోహన్ దర్శకత్వం వహించారు. కథా నేపథ్యం విషయానికి వస్తే.. సిసిలియా అనే యువతి మిచిగాన్ సిటీ నుంచి వెళ్లి ఇటలీలోని ఓ కాన్వెంట్‌లో చేరుతుంది. ఫాదర్ సాల్ టెడెస్చి అధ్వర్యంలో ప్రమాణాలు చేసి నన్‌గా మారి అప్పటికే అక్కడ ఉంటున్న వృద్ధ నన్స్‌కు సేవలు చేస్తూ ఉంటుంది. అయితే ఇసాబెలా అనే నన్ సిసిలియా రావడం నచ్చక అమెను చంపాలని చూస్తుంది. అంతేగాక సిసిలియాకు ఆ కాన్వెంట్‌లోప్రతి రోజూ వింత అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. విచిత్ర ఘటనలు తారసపడతాయి. భయానకమైన కలలు వస్తుంటాయి. ఎవరెవరో వచ్చి ఇక్కడి నుంచి పారిపో అంటూ సలహాలు ఇస్తూ ఉంటారు. అయితే ఈ క్రమంలోనే ఓ రోజు సిసిలియా గర్భవతి అయినట్టు తెలుసుకుని షాక్ అవుతుంది. ఎలాంటి ఫిజికల్ రిలేషన్ లేకుండా ప్రెగ్నెంట్ అయింది ఈమె మరో మేరిమాత జీసస్ మరోమారు పుట్ట బోతున్నాడంటూ అక్కడి వారంతా సిసిలియాను జాగ్రత్తగా చూసుకుంటూ ఉంటారు. అసలు సిసిలియా ఆ కాన్వెంట్‌లోనే ఎందుకు చేరాల్సి వచ్చింది, అంతకుముందే పరిచయం ఉందా, సిసిలియాను చంపడానికి ఎందుకు ప్రయత్నించారు, సూసైడ్స్ ఎందుకు జరిగాయి, ఆ ఫాదర్ ఎవరు, అసలు తనకు తెలియకుండా గర్భం ఎలా వచ్చిందనే ఆసక్తికర కథ కథనాలతో సినిమా సాగుతూ ప్రేక్షకులకు మంచి థ్రిల్‌ను ఇస్తుంది. కాన్వెంట్‌లో జరుగుతన్న విషయాలు ఒక్కొక్కటే తెలుసుకున్నాక సిసిలియా అక్కడి నుంచి బయట పడగలిగిందా లేదా, కాన్వెంట్ మాటున దాగిన రహస్యం ఏంటి అనే ఫాయింట్, క్లైమాక్స్‌లో చ్చే ట్విస్టులు గూస్‌బమ్స్ తెప్పిస్తాయి. అక్కడక్కడ బోల్డ్ సన్నివేశాలు ఉన్నాయి కానీ కథలో భాగంగానే వస్తాయి. ఇక మన అందకరికి నచ్చిన ప్రొఫెసర్ అల్వారో మోర్టే ఈ సినిమాలో ఫాదర్ ఇంతవరకు చేయని రోల్‌లో నటించి అదరగొడతాడు. సో హర్రర్ మూవీ లవర్స్ ఈ వారం థియేటర్లలో ఈ సినిమాను మిస్ చేయకుండా చూడండి తప్పక నచ్చుతుంది.

# ప్రమోషన్స్ లో కొత్తదనం.. నువ్వా.. నేనా?



తెలుగు సినీ పరిశ్రమ రోజురోజుకి అభివృద్ధి చెందుతోంది. వైవిధ్యమైన కథాంశాలతో సినిమాలను రూపొందించటానికి మన మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. సినిమా కథ, మేకింగ్ విషయాల్లోనే కాదు, ప్రమోషన్స్ పరంగానూ సినిమాలను వినూత్నంగా ప్రమోట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఆయ్', 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా టీమ్స్ ప్రేక్షకులకు చేరువకావటానికి వినూత్నమైన ప్రమోషనల్ ప్లానింగ్ రెడీ చేశారు. సినిమా ప్రమోషనల్ ప్లానింగ్‌లో ఇదొక యూనిక్ పాయింట్. 'ఆయ్' సినిమా ఆగస్ట్ 15న రిలీజ్ కానుంది. ఈ చిత్ర యూనిట్ ఆగస్ట్ నెలలోనే రిలీజ్ కానున్న 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా టీమ్‌తో శుక్రవారం క్రికెట్ ఆటలో పోటీ పడనుంది. 'ఆయ్' సినిమా నిర్మాత బన్నీ వాస్.. కమిటీ కుర్రోళు ళ్ళ చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల క్రికెట్ పోటీకి సిద్ధమంటూ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. రెండు టీమ్స్ మధ్య జరగబోయే క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి బన్నీ వాస్, నిహారిక కొణిదెల మధ్య జరిగిన సరదా చాలెంజ్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బన్నీ వాస్ విసిరిన చాలెంజ్‌ను నిహారిక కొణిదెల స్వీకరించారు. కచ్చితంగా 'ఆయ్' టీమ్ మీద తమ కమిటీ కుర్రోళ్ళు టీమ్ విజయం సాధిస్తుందని ఆమె దీమా వ్యక్తం చేశారు. జూలై 19 సాయంత్రం ఆరు గంటలకు జరగబోయే మ్యాచ్‌లో నువ్వు గెలుస్తావా?. అంటే నువ్వు గెలుస్తావా అంటూ సాగిన చిట్ చాట్ సరదాగా ఉంది. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ రెండు సినిమాలు గోదావరి బ్యాక్ డ్రాప్‌తోనే తెరకెక్కాయి. క్రికెట్, మూవీ లవర్స్‌ను ఈ మ్యాచ్ ఆకట్టుకుంటుందనటంలో సందేహం లేదు. నార్నే నితిన్, నయన్ సారిక, రాజ్ కుమార్ కసిరెడ్డి, అంకిత్ కొయ్య తదితరులు కీలక పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్'. మేం ఫ్రెండ్సండీ' అన్నది ఉపశీర్షిక. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బన్నీ వాస్, విద్యా కొప్పినీడి సినిమాను నిర్మిస్తున్నారు. అల్లు అరవింద్ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తుండగా సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ సీజన్‌లో తిరుగులేని ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఆకట్టుకోనుందని చిత్ర బృందం నమ్మకంగా ఉన్నారు. నిహారిక కొణిదెల సమర్పణలో రూపొందుతున్న కమిటీ కుర్రోళ్ళు చిత్రం సినీ ప్రేక్షకుల హృదయాలను మెప్పిస్తుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. ఈ సినిమా కూడా ఆగస్ట్‌లోనే రిలీజ్ కానుంది.

# సమాజంలో జరిగే సంఘటన ఆధారంగా వచ్చిన 'పేకమేడలు' ఎలా ఉందంటే.




నటుడు రాకేష్ వర్రే ఒక పక్క నటుడిగా సినిమాలు చేస్తూ, ఇంకో పక్క కొత్త టాలెంట్ ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొత్తవాళ్ళకి అవకాశాలు ఇస్తున్నాడు. రాకేష్ వర్రే ఇంతకు ముందు 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయకుడిగా విజయం సాధించాడు. తరువాత క్రేజీ యాంట్స్ అనే ఒక ప్రొడక్షన్ సంస్థని ప్రారంభించి నిర్మాతగా కూడా విజయం సాధించాడు. ఇప్పుడు మళ్ళీ నిర్మాతగా 'పేకమేడలు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో తమిళ నటుడు వినోద్ కిషన్ కథానాయకుడిగా నటిస్తే అనూష క్రిష్ణ అతనికి జంటగా నటించింది. నీలగిరి మామిళ్ల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎలా వుందో చూద్దాం. లక్ష్మణ్ (వినోద్ కిషన్) ఇంజనీరింగ్ చదివాడు, పెళ్లయింది, బాబు కూడా వున్నాడు, కానీ భాద్యతలు లేకుండా ఎప్పుడూ మొబైల్‌లో పేకాడుతూ కాలం గడిపేస్తూ ఉంటాడు. పాపం భార్య కష్టపడి సంపాదించి ఇంటిలో దాచుకున్న డబ్బులు వెతికి మరీ తీసుకొని ఖర్చు పెట్టేస్తాడు. చేతిలో ఒక్క రూపాయి కూడా లేకుండానే, పెద్ద రియల్ ఎస్టేట్ డీల్ చేసేవాడిలా పోజులు ఇచ్చి ఒక్కసారిగా లక్షలు సంపాదించాలని అనుకుంటూ ఉంటాడు. ఆ కోవలోనే శ్వేత (రితికా శ్రీనివాస్) పరిచయం అవుతుంది, పరిచయం ఇంకాస్తా దూరం కూడా పోతుంది. ఇల్లు గడవడం కోసం భార్య వరలక్ష్మి (అనూష క్రిష్ణ) ఒక పోలీసాఫిసర్ ఇంట్లో పని చెయ్యడమే కాకుండా, కర్రీ పాయింట్ లాంటిది పెట్టి కష్టపడి డబ్బు సంపాదించాలి, కొడుకుని బాగా చదివించాలి అని అనుకుంటుంది. భార్య, బిడ్డ వారి గురించి ఆలోచన, భాద్యత లేని లక్ష్మణ్ తానొక పెద్ద వ్యాపారవేత్త అని చెపుతూ శ్వేత వెనకాల తిరుగుతూ ఉంటాడు. ఇంతలో అనుకోని సంఘటన ఒకటి జరుగుతుంది, లక్ష్మణ్ బండారం బయట పడుతుంది. శ్వేతకి, లక్ష్మణ్ కి మధ్య వున్న సంబంధం వరలక్ష్మి కి ఎలా తెలిసింది? తెలిసి ఆమె ఏమి చేసింది? శ్వేతకి లక్ష్మణ్ వ్యాపారవేత్త కాదన్న విషయం ఎలా బయటపడింది, ఆమె ఏమి చేసింది? వరలక్షి, లక్ష్మణ్ ల మధ్య తలెత్తిన గొడవ చివరికి ఎటు దారితీసింది? తాగుబోతు, తిరుగుబోతు అయినా భర్తని వరలక్ష్మి మార్చగలిగిందా? భార్య భర్తల మధ్య చివరకి ఏం జరిగింది? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'పేకమేడలు' సినిమా చూడాల్సిందే. ఈమధ్య కేవలం పెద్ద సినిమాలు చూడటానికే ప్రేక్షకులు థియేటర్స్ కి వస్తున్నారు అని పరిశ్రమలో అంటున్నారు. ప్రేక్షకులు థియేటర్స్ రావాలంటే పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమాలు కూడా రావాలి, అవి నడవాలి. అలాగే థియేటర్స్ కి ఫీడ్ కావాలంటే చిన్న సినిమాలు కూడా రెగ్యులర్ గా విడుదలవుతూ ఉండాలి. కొత్త టాలెంట్ కూడా ఈ చిన్న సినిమాలతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతూ వుంటారు. అలాంటి కోవలోకే వస్తుంది ఈరోజు విడుదలైన 'పేకమేడలు' అనే సినిమా. నీలగిరి మామిళ్ళ ఈ సినిమాకి దర్శకుడు, సమాజంలో జరిగే ఒక సంఘటనని ఆధారంగా చేసుకొని ఈ సినిమా కథని రాసుకున్నాడు. ఒక పెద్ద సినిమా బాగోలేకపోయినా, టికెట్ రేట్ ఎక్కువున్నా ప్రేక్షకుడు చూస్తాడు, కానీ వాటితోపాటుగా ఒక్కోసారి చిన్న సినిమాలని కూడా ప్రోత్సహించాలి. దర్శకుడు నీలగిరి మామిళ్ళ తను చూసిన ఒక సంఘటనని సినిమాగా మలిచాడు. మొదటి సగం కొంచెం మామూలుగా వున్నా, రెండో సగం నుండి దర్శకుడు ప్రేక్షకుడిని కథలోకి తీసుకువెళతారు. భర్త వుద్యోగం చేస్తున్నాను అని భార్యని మభ్య పెట్టడం, మళ్ళీ కొన్ని రోజుల తరువాత వుద్యోగం లేదనటం, వాళ్ళిద్దరి మధ్య వాగ్యుద్ధం ఇవన్నీ సహజంగా చిత్రీకరించాడు దర్శకుడు. అలాగే కష్టపడకుండా ఎదో మాయమాటలు చెప్పి డబ్బు సంపాదించాలనుకునే లక్ష్మణ్ లు సమాజంలో ఎంతోమంది వున్నారు. అందుకే అతని పాత్ర ద్వారా చెప్పే సన్నివేశాలు ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. భర్త చెప్తున్న మాయమాటలు భరిస్తూ, ఓర్పుతో కష్టపడుతూ వున్న భార్యలు కొందరైతే, భర్త ఆగడాలు భరించలేక కొంతమంది భార్యలు ఎదురుతిరిగి మహిళా శక్తి ఏంటో కూడా చూపిస్తారు. ఈ సినిమాలో దర్శకుడు భార్యని రెండో కోవలో చూపించడం బాగుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు సినిమాకి ఎంతో బలం. అలాగే భావోద్వేగాలు కూడా ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. సినిమాలో చాలా సన్నివేశాలు సహజంగా, మనచుట్టూ జరుగుతున్నవిగా కనిపిస్తూ ఉంటాయి. అందుకే 'పేక మేడలు' సినిమా ఆకట్టుకుంటుంది. సినిమాలో కథ, కథనం, భావోద్వేగాలు అన్నీ బాగా పండాయి, దర్శకుడు అవి బాగా చిత్రీకరించాడు. అలాగే చిత్రీకరణ కూడా సహజంగా వుండే ప్లేస్ లలో చిత్రీకరణ చేసినట్టుగా అనిపిస్తుంది. సన్నివేశాలకి అవి కరెక్టుగా అతకడంతో సినిమాపై ఆసక్తి పెరుగుతుంది. ఇలాంటి చిన్న సినిమాలని ప్రోత్సహిస్తేనే మరిన్ని సినిమాలు ఇలాంటివి వస్తూ ఉంటాయి, థియేటర్స్ కూడా కళకళలాడుతూ ఉంటాయి. కొత్త టాలెంట్ వస్తూ ఉంటుంది. ఇలాంటి సినిమాని తీయడానికి ప్రోత్సహించిన రాకేష్ వర్రేకి అభినందనలు. ఇక నటీనటుల విషయానికి వస్తే లక్ష్మణ్ పాత్రలో వినోద్ కిషన్ అతుక్కుపోయాడు. సహజంగా నటించి తన ప్రతిభని చూపించాడు. ముఖ్యంగా పతాకసన్నివేశంలో అదరగొట్టాడు. ఇక అనూష క్రిష్ణ కూడా వినోద్ కిషన్ కి పోటీగా ఎంతో అద్భుతంగా నటించింది. అసలు ఆమెని చూస్తే నిజంగానే వరలక్షి అనే ఆమె వుంది అన్నంత సహజంగా నటించింది. పతాక సన్నివేశాల్లో భర్తపై తిరుగుబాటు చేసే భార్యగా ప్రేక్షకులతో చప్పట్లు కొట్టేంత బాగా చేసింది. రితికా శ్రీనివాస్ తన పాత్రకు తగ్గట్టుగా చేసింది. మిగతా పాత్రల్లో తమ పాత్రల పరిధి మేరకు చేశారు. రెండో సగంలో వచ్చే పాటలో మంచి భావుకత వుంది. సంగీతం, ఛాయాగ్రహణం బాగున్నాయి. చివరగా, 'పేకమేడలు' అనే ఈ చిన్న సినిమా సమాజంలో చూసే కథలా సహజంగా అనిపిస్తుంది. దర్శకుడు ఒక మంచి కథని మంచి భావోద్వేగాలతో చూపించాడు. వరలక్ష్మి, వినోద్ కిషన్ ల నటన, సహజంగా వుండే సన్నివేశాలు, పాత్రలు ఈ సినిమాకి బలం. ఒక చిన్న సినిమా మంచి కథతో వచ్చినప్పుడు ప్రోత్సహించాల్సిన భాద్యత అందరిదీను. ముఖ్యంగా మహిళలకి ఆదర్శంగా వుండే వరలక్ష్మి పాత్ర దర్శకుడు రాసే విధానం, ఆ పాత్రలో అనూషతో చేయించడం ఆకట్టుకుంటుంది.

# సౌత్ సినిమాలు.. అలా చేస్తున్నందుకు సిగ్గుపడుతున్నా..!



బాలీవుడ్ లో ఎలాంటి క్యారెక్టర్ కి అయినా సూటయ్యే నటులు చాలా తక్కువ మంది ఉంటారు. చేస్తే హీరో లేదా విలన్ ఇలా చాలామంది ఉన్నారు కానీ లీడ్ రోల్ గా అయినా సపోర్టింగ్ రోల్ అయినా విలన్ గా అయినా సరే ఇచ్చిన పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తాడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. రెండు దశాబ్దాల నుంచి బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ వస్తున్న నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈమధ్య సౌత్ సినిమాల్లో కూడా ఛాన్సులు అందుకుంటున్నారు. వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలో ఆయన నటించారు. ఐతే సినిమా ఫలితం నిరాశ పరచడం వల్ల నవాజుద్దీన్ సిద్ధిఖీ కి మరో ఆఫర్ రాలేదు. ప్రస్తుతం రామన్ రాఘవన్ సినిమాలో నటిస్తున్న ఆయన తన సౌత్ సినిమాల్లో నటించడానికి రెమ్యునరేషన్ ఒక రీజన్ అని చెప్పుకొచ్చారు. దక్షిణాది సినిమాల్లో పారితోషికం ఎక్కువ ఇస్తున్నారు. అందుకే ఇక్కడ సినిమాలు చేస్తున్నా అని అన్నారు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఐతే ఇచ్చినంత రెమ్యునరేషన్ తీసుకుంటున్నా కానీ పాత్ర నియంత్రణలో తన ప్రమేయం లేనందుకు ఇబ్బందిగా ఉందని అంటున్నారు. నార్త్ సైడ్ సినిమాల్లో తన పాత్ర గురించి పూర్తి అవగాహనతో పట్టు సాధించి నటిస్తా కానీ సౌత్ సినిమాల్లో అది మిస్ అవుతుందని అంటున్నారు. ఇలా పాత్రని సరిగా అర్థం చేసుకోకుండా నటిస్తూ రెమ్యునరేషన్ తీసుకుంటున్నందుకు సిగ్గు పడుతున్నానని అన్నారు. తీసుకుంటున్న రెమ్యునరేషన్ కి తగిన న్యాయం చేయలేకపోతున్నా అనే ఉద్దేశంతో నవాజుద్దీన్ సిద్ధిఖీ బాధపడుతున్నారు. ఐతే ఇక్కడ భాష మీద టచ్ లేకపోవడమే దానికి ప్రధాన కారణమని చెప్పొచ్చు. మరి నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ స్టేట్ మెంట్ మేకర్స్ ని ఆలోచనలో పడేస్తుందని చెప్పొచ్చు. 'సలార్'ని 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'తో పోల్చిన కల్కి దర్శకుడు నటిస్తున్న సినిమా చేస్తున్న సీన్ దాని గురించి పూర్తి అవగహాన ఉంటేనే అందుకు తగిన ఎక్స్ ప్రెషన్స్, యాక్టింగ్ చూపించగలరు. అలా కాకుండా నటిస్తున్న భాష తెలియకపోతే కచ్చితంగా నటులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. సౌత్ సినిమాల్లో తన ఇన్ కన్వీనియన్స్ ను ఎలాంటి మొహమాటం లేకుండా చెప్పారు నవాజుద్దీన్ సిద్ధిఖీ.

## రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ కరీంనగర్ జూలై 19 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో వి-కన్వెన్షన్ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రైతు అభిప్రాయాల సేకరణ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లతో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..

## ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలు పూర్తి చేయాలి : సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి





సిరిసిల్ల, జూలై 19 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను పూర్తి చేసేలా, లబ్ధిదారులకు చేరవేయాలని డిఆర్డిఓ శేషాద్రి పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, మైక్రో ఎంటర్ప్రైజెస్, స్కూల్ యూనిఫార్మ్స్, మీసేవ కేంద్రాలు , పెరటి కోళ్ల పెంపకం, మదర్ యూనిట్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ , మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లు, మిల్క్ పార్లర్ మరియు ఈవెంట్ మేనేజ్మెంట్ సంబంధించిన అంశాలపై సిబ్బంది సిబ్బందితోనే సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో అడిషనల్ డిఆర్డిఓ గొట్టి శ్రీనివాస్, డిపిఎంలు ఏబీఎన్ లు మరియు సీసీలు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన



హైదరాబాద్ జూలై 19 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారు. ఆగస్టు3న అమెరికా బయల్దేరనున్న రేవంత్ బృందం వారం రోజుల పాటు పర్యటించనున్న సీఎం రేవంత్ డల్లాస్‌తో పలు రాష్ట్రాల్లో పర్యటించనున్న సీఎం తెలంగాణలో పెట్టుబడుల ఆకర్షణ కోసం పర్యటన పలు కంపెనీల సీఈవోలను కలవనున్న రేవంత్ ఆగస్టు11న హైదరాబాద్‌కు రానున్న సీఎం రేవంత్.

## కొన్ని గంటల్లోనే పెరిగిన గోదావరి నీటిమట్టం



హైదరాబాద్ భద్రాచలం, జూలై 19 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : భద్రాచలం వద్ద గోదావరి వరద స్వల్పంగా పెరుగుతుంది. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వరద నీరు గోదావరిలో వచ్చి చేరుతుండడంతో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి భద్రాచలం వద్ద 25.3 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. నేటి సాయంత్రానికి 30 అడుగులు చేరుకునే అవకాశం ఉందని అంచనాలు వేస్తున్న అధికారులు.అప్రమత్తంగా లోతట్టు ప్రాంత వాసులు ఉండాలని సూచిస్తున్న అధికారులు.



వేములవాడ జూలై 19 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : ఆషాడ మాసం బోనాల సందర్భంగా వేములవాడ ఉజ్వల ఉన్నత పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు సమర్పించినారు ఉత్సాహంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు బోనాల పండుగ సాంప్రదాయాల గురించి స్కూల్ విద్యార్థులకు కరస్పాండెంట్ వికృతి అరుణాద్రి పంజాల వెంకటేశ్వర్లు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిలు

## ఉద్యోగాలపై కాంగ్రెస్ రూట్ మ్యాప్



**హైదరాబాద్, జూలై :** తెలంగాణ రాకముందు ఏళ్లుగా పోరాటం.. తెలంగాణ వచ్చాక కూడా పదేళ్లుగా పోరాటం.. దేనికి ఉద్యోగాల కోసం. ఉన్న ఇంటిని విడిచి.. కోచింగ్ సెంటర్లకు వేలల్లో ఫీజులు కట్టి.. సగం తిని.. తినకా చెట్ల కింద కూర్చొని చదివేది ఎందుకు.. ? నోటిఫికేషన్లు పడతాయని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నోటిఫికేషన్లు వచ్చి ఉద్యోగాలు సాధించే సమయం వచ్చే సరికి మళ్లీ అవే ఆందోళనలు. ఈసారి నోటిఫికేషన్లను వాయిదా వేయాలని.. ఇదేక్కడి లాజిక్.. ? మనం ఇన్నేళ్లుగా పోరాటాలు చేసింది ఈ ఉద్యోగాల కోసమే కదా.. తీరా చేతి వరకు వచ్చాక మళ్లీ వాయిదాలు వేస్తూ పోతే.. పరీక్షలు నిర్వహించేది ఎప్పుడు? ఫలితాలు వచ్చేదెప్పుడు? అందుకే ఈ విషయంలో ఎక్కడా తగ్గేది లేదంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఏదీ ఏమైనా నోటిఫికేషన్ ప్రకారం నిర్వహించి తీరుతామంటున్నారు. కొందరి రాజకీయ కుట్రకు నిరుద్యోగులు బలి కావొద్దని సూచిస్తున్నారు.పుస్తకాల్లో ఉన్న చదువులు.. బయట మార్కెట్‌లో సమాజానికి అసలేమైనా సంబంధం ఉందా? ఈ చదువులు చదివి బయటికి వచ్చిన వారికి ఉద్యోగాలు వస్తున్నాయా? ప్రతి ఏటా లక్షలాది మంది చేతుల్లో సర్టిఫికేట్లు ఉంటున్నాయి తప్పా.. వారిలో పనితనం ఉంటుందా? ఇవే ప్రశ్నలను సూటిగా వేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.. క్వాలిటీ ఎడ్యుకేషన్‌పై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.కాలేజీలంటే ఏంటి.. ? ఉన్నత విద్యతో పాటు.. ప్రపంచానికి తగ్గట్టుగా అవసరమైన స్కిల్స్‌ను తయారు చేసే సంస్థలు.. విద్యా సంస్థలు.. కానీ బాధించాల్సిన విషయం ఏంటంటే.. ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజీలు అన్ని కూడా నిరుద్యోగ కర్మాగారాలుగా మారాయి. ఇదే విషయాన్ని చెప్పారు రేవంత్ రెడ్డి. ఇంజనీరింగ్ కాలేజీలన్ని నిరుద్యోగులను తయారు చేసే కర్మాగారాలుగా మారొద్దన్నారు ఆయన. అంతేకాదు.. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించింది ఇంజనీర్లే అని. సివిల్ అండ్ ఐటీపై ఇంజనీరింగ్ కాలేజేస్ ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇంజనీరింగ్ అంటే కేవలం కంప్యూటర్ సైన్స్ మాత్రమే కాదు.. సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను కూడా కాలేజీలు ప్రోత్సహించాల్సిదే. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా టాటా భాగస్వామ్యంతో 2వేల 400 కోట్లతో ప్రభుత్వం ఐటీఐల రూపురేఖలను మారుస్తుంది. నిజానికి కాలేజీలకు ఓ విజన్ ఉండాలి. ప్రస్తుతం ఫార్మా, ఐటీ తరువాత నెక్ట్స్ ప్రపంచాన్ని ఏలబోయేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. కాబట్టి కాలేజీలన్ని కూడా ఎఐపై ఫోకస్ చేయాలని సూచించారు రేవంత్.. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని.. అలా చేసేందుకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని కాలేజీలకు సూచించారు రేవంత్.లెటెస్ట్‌గా జరుగుతున్న నిరుద్యోగ సమస్యలపై కూడా రేవంత్ రియాక్ట్ అయ్యారు. పదేళ్లు ఉద్యోగాల భర్తీ చేయాలని నిరుద్యోగ యువత కోట్లాడిన యువత. ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం కొన్ని రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆమరణ దీక్షలు చేయడంపై తీవ్రంగా స్పందించారు. నిరుద్యోగులను తప్పుదోవ పట్టించేందుకు ఎవరెన్ని కుట్రలు, ప్రయత్నాలు చేసినా వారి మంచి కోసం తాము ఎప్పుడూ పోరాడుతూనే ఉంటామని త్వరలోనే జాబ్ క్యాలెండర్ ను తీసుకురాబోతున్నామని యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామని మరోసారి క్లారిటీ ఇచ్చారు.మొత్తంగా చూస్తే.. ఉద్యోగాలు కల్పించే విషయంలో తాము ఎక్కడా వెనక్కి తగ్గడం లేదని రేవంత్ క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా.. ఉద్యోగాలు సాధించాలంటే.. సరైన స్కిల్స్ నేర్చుకోవాలని ఆ స్కిల్స్‌ను నేర్పే కాలేజీలు పటిష్టంగా ఉండాలని చెబుతున్నారు. నిరుద్యోగాన్ని రూపుమాపాలంటే.. మొదట ప్రపంచ అవసరాలకు తగ్గట్టుగా సిలబస్‌ను మార్చాలి.

# కరీంనగర్ గుడిలో దెయ్యం



**కరీంనగర్, జూలై :** గుళ్లో ఏముంటుంది..? అంటే దేవుడనే సమాధానమే వస్తుంది. కానీ, అక్కడ గుళ్లో మాత్రం ఏముంటుందో తెలిస్తే మీరు అవ్వాక్కైపోతారు. ఆ అంధవిశ్వాసమే.. ఇప్పుడా గుడికి ఎవ్వరినీ పోకుండా చేసేసింది. మరి భక్తుడికి, భగవంతుడికి అనుసంధానమైన పూజారి మరణంతో ఆ గుళ్లో ఏం జరిగింది..? అదంతా తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..గుడికి వెళ్తే మనసు చాలా ప్రశాంతంగా, హాయిగా ఉంటుంది. కానీ ఆ గుడిలో అడుగుపెడితే కాళ్లు, చేతులు వణుకుతాయి. గుడి గంట మోగినా గుండె దడ పెరుగుతుంది. అరుపులు.. కేకలు.. పూనకంతో ఊగిపోయే జనాలు, వామ్మో.. ఒకటేమిటీ ఇంకా చాలానే కనిపిస్తాయి. ఆ ఆలయం ఎక్కడో లేదు మన తెలంగాణలోనే ఉంది.ఇదిగో మనం చూస్తున్న ఈ గుడి వాస్తవానికి వేణుగోపాలస్వామి ఆలయం. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండలో ఉన్న ఈ ఆలయ చరిత్ర 150 ఏళ్ల కిందిది. అయితే గత 15 ఏళ్ల నుంచి ఇక్కడ సరిగ్గా ఇక్కడి దేవుడు పూజలకు నోచుకోవడం లేదు. గుడిలో చాలా సంవత్సరాలు పనిచేసిన పూజారి మరణంతో ఈ గుళ్లో దేవుడు కాక ఏదో అదృశ్య శక్తి ఉన్నట్టు ప్రచారం జరగడంతో జనం ఈ గుడికి రావడానికే బెంబేలెత్తిపోతున్నారు.15 ఏళ్ల క్రితం హనుమంతు అనారోగ్యంతో మరణించడంతో ఇప్పుడు గుడి మూగబోయింది. అప్పటివరకు పెద్దఎత్తున భక్తులు, మానసిక రోగులు, వికలాంగులతో ఎప్పుడూ కళకళలాడిన గుళ్లో.. ఇప్పుడు భూత, ప్రేత, పిశాచాలు అవహించిందని స్థానికుల్లో భావన నెలకొంది. ఈ అపవాదు కూడా నాలుగు దిక్కులా పాకింది. ఇప్పుడు రాత్రి వేళ ఇక్కడికి స్థానికులు కన్నెత్తి చూడకపోగా.. పట్టపగలు సైతం ఇక్కడికి వెళ్లడానికి భయపడుతున్నారు.ప్రస్తుతం కరీంనగర్ శివార్లలోని తీగలగుట్టపల్లికి చెందిన ఓ పూజారి రెండు, మూడు నెలలకో సారి ఈ గుడికి వచ్చి దీపం పెడుతూ పోతుండగా.. మిగిలిన జనం మాత్రం ఆర్నకొండ వేణుగోపాలస్వామి ఆలయానికి రావాలంటేనే జంకుతున్నారు. ప్రస్తుతం దూప, దీప నైవేద్యాలూ చూస్తున్న పూజారి ఆరోగ్యం కూడా క్షీణించడంతో.. దేవుడున్న ఈ గుడి దెయ్యం పట్టిన ఓ బూత్ బంగ్లాలా స్థానికుల్లో ఒకింత ఆందోళన రేకెత్తిస్తూ భయపెడుతోంది. రాక్షసులను చీల్చి చెండాడిన కాళికామాతతో పాటు.. అన్ని భయాలకు దీటైన అభయాంజనేయుడు కొలువై ఉన్నా ఈ గుళ్లోకి వెళ్లేందుకు ఇప్పుడు జనం జంకుతున్నారు.ఓ వైపు ప్రపంచం టెక్నాలజీ వైపు అడుగులేస్తూ ఉంటే.. ఇదిగో దేవుడున్న గుళ్లో దెయ్యం ఉందనుకుంటూ జనం ఇంకా భయపడటం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మరి జనవిజ్ఞాన వేదిక సభ్యులేమైపోయారో.. గుళ్లో దెయ్యమన్నన భయంతో భక్తజనం బంద్ అయితే నచ్చజెప్పాల్సిన పండితులేమయ్యారో తెలియడం లేదు. ఏదీ ఏమైనా గుళ్లో దెయ్యమన్న పేరుతో ఆర్నకొండ వేణుగోపాలస్వామి ఆలయం పాడుబడిపోవడం విచారకరం.

# కానరాని జాగ వాన



**హైదరాబాద్, జూలై :** నైరుతి రుతుపవనాలు ముందుస్తుగా వచ్చినా.. భారీ వర్షాల జాడేలేదు. వరినార్లకు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వానకాలం సీజ్ ముగుస్తున్నా వాన జాడేలేదంటూ తెలంగాణలో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చాయన్న ఆనందం రైతన్నకు లేకుండా పోయింది. వర్షాలు లేక అన్నదాత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఖరీఫ్ కాలం కరిగి పోతున్నా.. వరుణుడు కరుణించడం లేదు. వర్షాలు లేకపోవడంతో బోర్లకు నీళ్లురాక, బావులు ఎండిపోయిన పరిస్థితి నెలకొంది. నారుమళ్లు, ఆరుతడి పంటలు ఇప్పటికే ఎండిపోతున్నాయి. నారుమళ్లు కాపాడుకునేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. ట్యాంకర్లతో నీళ్లు కొని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టిన పెట్టుబడులే కాకుండా ట్యాంకర్లకు ఎక్స్‌ట్రాగా ఖర్చుచేస్తున్నామని చెబుతున్నారు. ఆరుద్ర దాక వేచి చూస్తాం.. ఆ తర్వాత దేవుడే కాపాడాలంటున్నారు రైతులు. చెరువులకు నీళ్ల తరలించి రైతన్నలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.భారీ వర్షాలు లేకపోవడంతో రాష్ట్ర వ్యా?ప్తంగా రైతులు డైలమాలో పడ్డారు. అటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతన్నలు పొలాలను బీడుభూముల కింద వదిలేశారు. వర్షాలు కురుస్తాయని ముందస్తుగా నార్లు వేసిన రైతులు.. అది ముదిరిపోతున్నా.. ఇప్పటికీ వాన జాడలేక ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు ఉంటాయని అధికారులు చెప్పడంతో ముందస్తుగా భారీ ఎత్తున వరి నార్లు పోసిపెట్టుకున్నామని.. నారు టైంలోపు నాటు వేయకుంటే పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందంటున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితే కనిపిస్తోంది. అయకట్టు ప్రాంతంలోని పొలాలు కూడా దున్నలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలు లేకపోవడంతో ఇప్పటివరకూ పెట్టిన పెట్టుబడులు వృధాగా పోతాయంటూ ఆవేదన చెందుతున్నారు రైతులు.ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. కర్నూలు జిల్లాలో వర్షాలు కూరవాలని గ్రామంలో ఉన్న నాగదేవతలకు నీటితో అభిషేకాలు చేస్తున్నారు. వర్షం కోసం మొక్కని దేవుడు లేదు. చేయని పూజలు లేవు.. పలకని మంత్రం లేదని నిరుత్సాహాన్ని వ్యక్తబరుస్తున్నారు. భూమి దున్ని విత్తునాటినా వర్షాలు రాకపోవడంతో వానదేవుడి కరుణ కోసం ప్రజలు వివిధ రకాల్లో పూజలు చేస్తున్నారు. ఋతుపవనాల కదలిక ప్రకారం ఇప్పటికే వ్యవసాయ పనులు ప్రారంభం కావలసి ఉన్నా సరైన సమయానికి వర్షాలు కురవక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా త్వరగా వర్షాలు కురవాలని వరుణ దేవుని ప్రార్థిస్తూ, పురాతన ఆచారాలను నమ్ముకుని ప్రత్యేక పూజలు చేస్తున్నామంటున్నారు గ్రామస్తులు. ఇలా తెలుగురాష్ట్రాల్లో వరుణుడి ప్రభావం రైతులపై తీవ్రంగా పడుతోందని చెప్పవచ్చు. రుతుపవనాలు దేశ వ్యాప్తంగా చురుగ్గా కదులుతున్నప్పటికీ అటు ఏపీ, తెలంగాణలో అనుకున్నంత స్థాయిలో ప్రభావం చూపడం లేదని తెలుస్తోంది.

## లక్ష లోపు రైతు రుణాలు మాఫీ సంబరాలు చేసుకున్న రైతులు ఏడు వేల కోట్ల రూపాయిలు చెల్లింపు



**హైదరాబాద్, జూలై :** తెలంగాణలోని రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. తొలి విడతలో లక్ష లోపు రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసింది. సచివాలయంలోని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి క్లిక్ చేయగానే నేరుగా రైతులు ఖాతాల్లోకి ఏకకాలంలో రుణమాఫీ సొమ్ము జమ అయ్యాయి. సుమారుగా 11.42 లక్షల మంది లబ్ధిదారులకు రుణమాఫీ కింద సుమారు ఏడు వేల కోట్లు ప్రభుత్వం చెల్లించింది.రైతులు మూడు కేటగిరీలుగా విభజించి రుణమాఫీ చేయాలని సర్కారు నిర్ణయించింది. తొలి విడతలో లక్షలోపు రెండో విడతలో లక్ష యాభై వేలు వరకు, మూడో విడతలో 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయనుంది. బ్యాంకులు, పిఎసిఎస్ నుంచి ఇప్పటికే సేకరించిన వివరాలన్నింటినీ నేషనల్ ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారు. మొత్తంగా రుణమాఫీ పరిధిలోకి వచ్చే రైతు కుటుంబాలు 40 లక్షలు ఉన్నట్లు లెక్క తేలింది. లక్షలోపు రుణాలు ఉన్న రైతులు వివరాలను జిల్లాల వారీగా బుధవారం సాయంత్రమే కలెక్టర్లు, డిఎవోలకు పంపించారు.ప్రజాభవన్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహించింది. లక్షలోపు రుణమాఫీకి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం దిశా నిర్దేశం చేశారు. మాఫీ అయిన మేరకు మళ్ళీ కొత్తగా పంట రుణాలు ఇవ్వడంపై ఆదేశాలు ఇచ్చారు. రైతు బంధు మాదిరిగానే ఈ కుబేర్ సాఫ్ట్వేర్ సాయంతో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఇప్పటికే ప్రొసీడింగ్స్ తీసి ట్రెజరీకి పంపించారు. రుణమాఫీకి శ్రీకారం చుట్టే కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన 20 మంది రైతులకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు కలిసి చెక్కులు పంపిణీ చేస్తారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడతారు. ఈ నెలాఖరులోపు రూ.1.5 లక్షలు వరకు ఉన్న రుణాలు ఆగస్టు మొదటి వారంలో రెండు లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.మొత్తం రుణమాఫీకి రూ.31 వేల కోట్ల అవసరమవుతాయని అంచనాలు ఉండగా, ప్రస్తుతం వెచ్చిస్తున్న రూ.7 వేలు కోట్లు కాకుండా మరో రూ.24 వేల కోట్లను ప్రభుత్వం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఖరీఫ్ సీజన్లోనే రుణమాఫీ పూర్తి చేస్తే మళ్లీ రైతుల పంట రుణం తీసుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే పంద్రాగస్టులోపు రైతులు రుణం నుంచి విముక్తులు కానున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలు, మండల కేంద్రాల్లో సంబరాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చింది. రుణమాఫీ నిధులు జమ చేసిన రైతులను ఉద్దేశించి సీఎం రేవంత్ మాట్లాడనున్న వేళ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు సిద్ధం చేశారు. ఎక్కడకక్కడ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. రుణమాఫీకి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సీడీసీ) రుణం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. రైతుల రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని సంకల్పించిన రేవంత్ సర్కార్ ఆర్థిక వనరులను సమకూర్చుకునే దిశలో తీవ్ర ప్రయత్నాలను చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే రైతు రుణమాఫీ పథకానికి మొత్తం రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని ప్రాథమిక అంచనా. ఇప్పటికే భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నిర్వహించే ఈ వేలం ద్వారా ప్రతినెల సేకరించే మార్కెట్ రుణాలు, రాష్ట్ర రాబడుల నుంచి కొంత మేర నిధులను ఆదా చేస్తూ.. రుణమాఫీ కోసం దాదాపు రూ.10 వేల కోట్లకుపైగా ఖజానాలో జమ చేశారు. ఈ క్రమంలో మరో రూ.5 వేల కోట్లు సేకరించేందుకు ఎన్సీడీసీ రుణాలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ రుణం నిధులను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసిసిబి) ద్వారా రుణమాఫీకి వినియోగించాలని యోచిస్తోంది. అయితే, ఎన్సిడిసి నుంచి ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆమోదం రాకపోవడంతో కేంద్ర సహకార శాఖను పర్యవేక్షిస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంప్రదింపు జరుపుతున్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.